# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక






సూర్యాపేట | బుధవారం | 27-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:160 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మణిపూర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు అరెస్ట్

మణిపూర్‌లోని ఇంఫాల్(తూర్పు, పశ్చిమ జిల్లాల్లో మూడు నిషేధిత సంస్థలకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను( భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని టావోథాంగ్ ఖునౌ ప్రాంతం నుండి నిషేధిత కాంగ్లీపాక్ కమ్యూనిస్ట్ పార్టీ (పిడబ్ల్యూజి) క్రియాశీల క్యాడర్‌ను ఆదివారం అరెస్టు చేశారు.




### భారత్ పై అమెరికా
# భారీ టారిఫ్‌లు

- భారత ఎగుమతులపై అమెరికా భారీ సుంకాల విధింపు
- ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్న 50 శాతం టారిఫ్‌లు
- చైనా, వియత్నాం వంటి దేశాలకు లాభం చేకూరే అవకాశం
- భారత ఎగుమతులు 43% వరకు పడిపోయే ప్రమాదం

**ఆగస్టు26,(నిజం చెప్తుతాం)**
అమెరికా తీసుకున్న టారిఫ్ ల పెంపు నిర్ణయం భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ కాగా, అదే సమయంలో చైనా, వియత్నాం వంటి ఇతర ఆసియా దేశాలకు భారీగా లాభం చేకూర్చే అవకాశం కనిపిస్తోంది. భారతదేశం నుంచి దిగుమతి అయ్యే పలు కీలక వస్తువులపై 50 శాతం మేర సుంకాలు (టారిఫ్‌లు) విధించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి (ఆగస్టు 27) నుంచి అమలులోకి రానుంది.

### జమ్మూకశ్మీర్‌లో
# జల ప్రళయం

- వైష్ణోదేవి యాత్ర మార్గంలో విరిగిపడ్డ కొండచరియలు
- ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న తావి, రావి నదులు
- దోడా, కిష్త్వార్ జిల్లాలను కలిపే జాతీయ రహదారి ధ్వంసం
- పలు జాతీయ రహదారులపై రాకపోకలకు అంతరాయం



**ఆగస్టు26,(నిజం చెప్తుతాం)**
జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోత వానల కారణంగా సంభవించిన వేర్వేరు ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా, ప్రఖ్యాత వైష్ణోదేవి యాత్రకు అంతరాయం కలిగింది. దోడా జిల్లాలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర నష్టం వాటిల్లింది. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. దోడా జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ఓ ఇల్లు కూలిపోవడంతో ఇద్దరు మరణించగా, ఆకస్మిక వరదల్లో చిక్కుకుని మరో ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.



### క్లీన్ ఎనర్జీలో భారత్
# సరికొత్త శకం..

**అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం**

- 100 దేశాలకు 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులు ప్రారంభం
- క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్న ప్రధాని
- భారత్‌లో బ్యాటరీల తయారీ కోసం మూడు జపాన్ కంపెనీల భాగస్వామ్యం
- పెట్టుబడుల కోసం రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని మోదీ పిలుపు
- సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలపై ఇకపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్న ప్రధాని

ఆగస్టు26,(నిజం చెప్తుతాం) ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.



### ఓయూకు రూ. 1000 కోట్లు
# ఇచ్చే దమ్ముందా

- కోదండరామ్ పై ప్రేమ ఉంటే సీఎం చేయండి
- రేవంత్ సొల్లు పురాణం ఆపాలి
- కోదండరాంపై సీఎం రేవంత్ రెడ్డిది మొసలి కన్నీరు అంటూ శ్రవణ్ విమర్శలు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేయించాలని డిమాండ్

హైదరాబాద్,ఆగస్టు26,(నిజం చెప్తుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రొఫెసర్ కోదండరాంపై సీఎం చూపిస్తున్నది మొసలి కన్నీరేనని, ఆయన ప్రేమలో ఏమాత్రం నిజాయతీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డికి కోదండరాంపై నిజంగానే ప్రేమ ఉంటే, వెంటనే ఆయనకు ముఖ్యమంత్రి పదవిని అప్పగించాలని డిమాండ్ చేశారు.

### వాన్ పిక్ కు హైకోర్టులో
# ఎదురుదెబ్బ..



**పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు**

హైదరాబాద్,ఆగస్టు26,(నిజం చెప్తుతాం) ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వాన్ పిక్ కు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసింది. ఈ మేరకు జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో వాన్ పిక్ ప్రాజెక్టు పేరు కూడా ఉంది. దీనిపై వాన్ పిక్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. సీబీఐ ఛార్జ్ షీట్ నుంచి తమ ప్రాజెక్టు పేరును తొలగించాలని పిటిషన్ దాఖలు చేసింది.


### భారీ నష్టాలతో ప్రారంభమైన
# సూచీలు..

- అమెరికా అదనపు సుంకాల ప్రభావం
- ఈ నెల 27 నుంచి 25 శాతం అదనపు సుంకాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై విధించిన అదనపు సుంకాలు బుధవారం నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పటికే భారత వస్తుసేవలపై 25 శాతం టారిఫ్ లు విధించిన ట్రంప్.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే సాకుతో అదనంగా మరో 25 శాతం పన్నులు విధించారు.


### ఖైరతాబాద్‌లో
# గణేశుడి ఉత్సవాలు



**హైదరాబాద్‌లో 10 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు**

హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా జరిగే ఖైరతాబాద్ మహాగణపతి ఉత్సవాల సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను ప్రకటించారు. బుధవారం (ఆగస్టు 27) బడా గణనాథుడు కొలువుదీరనున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు, మొత్తం పది రోజుల పాటు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని నగర ట్రాఫిక్ విభాగం స్పష్టం చేసింది.

### తెలంగాణలో
# వింత వాతావరణం



- తెలంగాణలోని ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన
- బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావం

తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని పది జిల్లాల్లో వర్షపాత లోటు ఆందోళన కలిగిస్తుండగా, మరోవైపు రానున్న రెండు రోజుల్లో ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పుల ప్రభావంతో ఈ వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు.



### యూరియా సరఫరాపై కలెక్టర్లు,ఎస్పీలు ప్రత్యేక
# దృష్టి సారించాలి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 26 (నిజం చెప్తుతాం) మంగళవారం యూరియా, ఎరువులు, విత్తనాల సరఫరా పై మహబూబ్ నగర్ జిల్లా ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు,కలెక్టర్ లు,ఎస్.పి.లు, వ్యవసాయ శాఖ అధికారులు,సహకార శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారిగా యూరియా లభ్యత, సరఫరా, ఇండెంట్ ఎంత అవసరం అనే విషయాలను సమీక్షించారు
- యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించిన, నకిలీ విత్తనాలు విక్రయించిన,అధిక రేటుకు విక్రయించే డీలర్లపై కేసులు



ఈ సందర్భంగా మంత్రి పలు సూచనలు చేశారు. వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి .లు ప్రత్యేక దృష్టి సారించి నిశితంగా పర్యవేక్షణ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు రావు సూచించారు.ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారిగా యూరియా లభ్యత, సరఫరా, ఇండెంట్ ఎంత అవసరం అనే విషయాలను సమీక్షించారు.సమావేశం లో ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లు జిల్లాల వారీగా యూరియా ఇండెంట్, స్టాక్ లభ్యత, సరఫరా పై తీసుకున్న చర్యలను వివరించారు.



### మర్యాద తగ్గిందో
# జాగ్రత్త..

అమెరికాకు మర్యాద ఇవ్వని దేశాలపై టారిఫ్ లు విధించే విషయంలో వెనక్కి తగ్గబోనని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అగ్రరాజ్యంలోని పలు చిప్ కంపెనీల పట్ల విదేశాల్లో తీవ్ర వివక్ష కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ట్రూత్ సోషల్' లో తాజాగా ఓ పోస్టు పెట్టారు. అమెరికాకు చెందిన చిప్ కంపెనీల ఎగుమతులపై వివిధ దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు.

### ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్లు
# కేటాయిస్తాం

- రూ.80 కోట్లతో నిర్మించిన నూతన హాస్టళ్ల ప్రారంభం
- ఫాంహౌస్‌లో ఉన్నవి మానవ రూపంలోని మృగాలంటూ తీవ్ర వ్యాఖ్యలు
- వచ్చే ఆరు నెలల్లో మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్,ఆగస్టు26,(నిజం చెప్తుతాం) ప్రతిపక్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో ఏనుగులు, సింహాలు లేవని, ఫాంహౌస్‌లలో మానవ రూపంలో మృగాలు ఉన్నాయని, వాటిని పట్టుకుని బంధించాల్సిన అవసరం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు ఏఐ టెక్నాలజీతో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నట్లు తప్పుడు వీడియోలు సృష్టించి, వాటిని ప్రభుత్వం చంపుతున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# చందన పాఠశాలలో వినాయక చవితి వేడుకలు

**- విద్యార్థులచే మట్టి గణపతుల ప్రతిష్టాపన**

చౌటుప్పల్,ఆగస్టు26(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక చందన పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల,రకరకాల పర్యావరణ రహిత వినాయక ప్రతిమలను తయారు చేసుకొని వచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ వెనుక అంతరార్థాన్ని, పండుగ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు.సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ప్రతి పండుగను కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తామని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని,మన వంతుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకులు వాడొద్దని,ఆ విగ్రహాలు నీటిలో కరగవు దానివల్ల చెరువులు,బావులలోని నీరు కలుషితమవుతాయి.కాబట్టి మట్టి వినాయకులని పూజించాలని విద్యార్థుల చేత ఈ సందేశాన్ని పలువురికి తెలియజేయాలని కోరారు.పిల్లలు గణపతి మండపాలు ఏర్పాటు చేసి, గణపతిని ప్రతిష్టించడం ద్వారా కార్యక్రమం



నిర్వహించే శక్తి సామర్థ్యాలు తెలుసుకుంటారని, కార్యాచరణ మెలకువలు తెలుసుకొని,తమ వాడలలో అందరూ కలిసిమెలిసి బాధ్యతను పంచుకోవడం పెంపొందుతుందని తెలియజేశారు.పర్యావరణ సహితంగా పండుగలను జరుపుకోవాలని ప్లాస్టిక్ నిషేధించాలని తెలియజేశారు.తర్వాత అందంగా ప్రతిమలు తయారుచేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు కే.స్వప్న,పద్మ,అర్చన, జి.స్వప్న,జగదీశ్వరి, కవిత,లావణ్య,దీప తేజ, ఉష,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎస్.కె గౌస్ పాషా

చింతపల్లి ఆగస్టు 26 నిజం చెపుతాం. మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో మంగళవారం మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం ఆధ్వర్యంలో కుర్మేడ్ లో కాంగ్రెస్ మైనార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎస్.కె గౌస్ పాషా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ అండేకర్ అశోక్,మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు,గౌని జంగయ్య,నాదిరి రమేష్,నాదిరి మల్లేష్,



కురుమేడు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్,ఉప్పు శేఖర్,కుర్మేటి రామకృష్ణ,తెరటిపల్లి శేఖర్, బుర్రి యాదయ్య,ముద్దం శేఖర్,అనంతుల రామకృష్ణ, కంబాలపల్లి లాలయ్య,సుభాష్,ఏకుల జంగయ్య,కుర్మేటి వెంకటేష్,కుర్మేటి పవన్,కుర్మేటి తరుణ్,బుష్పాక యాదగిరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించండి.. పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి






**- గుత్తా వెంకటరామిరెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్**

చౌటుప్పల్,ఆగస్టు26 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో సుధా పిల్లల మరియు దంత వైద్యశాల డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్,డాక్టర్ అవ్వారి నీరజ దేవి గార్ల సౌజన్యంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముందు చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా భక్తులకుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వందల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ద్వారా చౌటుప్పల మున్సిపాలిటీలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా "మట్టి వినాయకుడిని పూజించండి పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి"అంటూ పిలుపునిచ్చారు.కలర్ వినాయక విగ్రహాల వల్ల చెరువుల్లో నిమజ్జనం చేసినప్పుడు ఆ కలర్స్ నీటిలో కరిగి అనేక జలచర జీవులు మరణిస్తాయని అన్నారు.ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వందల సంవత్సరాలు పడుతుందని,తద్వారా భూమ్మీద జీవరాశులకు అనేక రోగాలకు కారణమవుతుందని అన్నారు.కనుక మట్టి వినాయక విగ్రహాలను పూజించి చెరువులు నిమజ్జనం చేయడం వల్ల చెరువుల్లో మట్టి సాంద్రత పెరుగుతుందని చెరువు, నీటిని,జలచరాలను కాపాడిన వాళ్ళం అవుతామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్,కార్యదర్శి ఎండి హతహర్ పాషా,కోశాధికారి సిలివేరు మంగయ్య,లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి,జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్,నాంపల్లి రమేష్,కొసనం రామ్ రెడ్డి,కాసుల వెంకటేశం,బొబ్బిళ్ల మురళి,కామిశెట్టి చంద్రశేఖర్,కామిశెట్టి భాస్కర్,వేముల నరసింహ,వనం రాజు,సురోజు సత్యనారాయణ చారి,చింతల ప్రభాకర్ రెడ్డి,దీప అనిల్,పోలోజు రాజు చారి, దాచేపల్లి శ్రీను,సంపూర్ణ చారి,తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ స్కూల్లో వినాయక చవితి సంబరాలు





**- మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం-**

**- పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జని మంజుల**

చౌటుప్పల్,ఆగస్టు26 (నిజం చెపుతాం)చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్లో మంగళవారం ముందస్తుగా వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు.స్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చొని వినాయకుని ప్రతిరూపం ప్రదర్శించారు.స్కూల్ విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిష్టించి,ఘనంగా పూజలు చేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ... విద్యార్థులకు వినాయక పండుగ గురించి వివరించారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడొద్దని,మట్టితో తయారుచేసిన వినాయకులని ప్రతిష్టించి, పూజించాలన్నారు.వినాయక పండుగ ప్రకృతితో మమేకమైందని వినాయక పత్రిలో వివిధ రకాలైన మొక్కలను వాడతారని అన్నారు. పర్యావరణ సహితంగా వినాయక పండుగ జరుపుకోవాలని,ప్లాస్టిక్ ను నిషేధించి,జ్యూట్ బ్యాగులని వాడాలని పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ పాఠశాలల చైర్మన్ కేవిబి కృష్ణారావు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అనూష, చందన,జ్యోతి,రత్న,భార్గవి, సింధు,శిరీష,అనసూయ, లావణ్య,మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రిలో వైద్య శిబిరం...

తుర్కపల్లి ,ఆగస్టు 26(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పీహెచ్సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పీహెచ్ఎన్ బిస్మిల్లాబి మాట్లాడుతూ వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని పీహెచ్సీ డాక్టర్ రుచిరా రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ జానీ పాషా, పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, ఆశా వర్కర్లు పలుగుల హంస వేణి, పలుగుల విమల,



గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్ద కొండూరు చెరువును సందర్శించిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాంరెడ్డి

చౌటుప్పల్,ఆగస్టు26 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల పరిధిలోని గ్రామాలలో ప్రతిష్టించే గణేష్ ఉత్సవాల నవరాత్రుల తర్వాత జరిపే నిమజ్జన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోనిపెద్దకొండూరు చెరువును మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి సందర్శించారు గణనాథుల నిమర్జనం కోసం ఏర్పాట్లు గురించి చర్చించారుగణనాథులను నిమజ్జనం చేయుటకు వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను సమకూర్చాలని,గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీసు అధికారులకు భోజనం వసతి కల్పించాలని పంచాయతీ



సెక్రెటరీకి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ మాల్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు సైతం పరిష్కరించలేని ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

**- బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి**

తొర్రూరు టౌన్ ఆగస్టు 26(నిజం చెప్పుతాం)తొర్రూరులో స్థానిక సమస్యల సాధనకై భారతీయ జనతా పార్టీ తొర్రూరు అర్బన్ మరియు రూరల్ మండలాల కమిటీ ల ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సాధన కోసం తొర్రూరు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యలను సైతం కనీస స్థాయిలో పరిష్కరించలేని శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి బేషరతుగా రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. మండలంలో నిరుపేదలను విస్మరించి కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం శోచనీయమని, గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తొర్రూరు మున్సిపాలిటీతో పాటు మండలం లోని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని మురుగు కాలువల నిర్మాణం పారిశుధ్యం పరిశుభ్రత పై స్థానిక అధికారులు చొరవ చూపాలని అన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలోని రైతులు సింగిల్ ఫేస్ విధ్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పై మౌలిక సమస్యలపై స్థానిక శాసనసభ్యురాలు స్పందించికపోయినట్లయితే




బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆనంతరం బిజెపి నాయకులు స్థానిక తహసీల్దార్ కి మరియు మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ రాస్తారోకో ధర్నా కార్యక్రమం లో బిజెపి తొర్రూరు అర్బన్ రూరల్ మండలాల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ,గట్టు రాంబాబులు పాల్గొనగా బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, బిజెపి అర్బన్ రూరల్ మండలాల నాయకులు నడిగడ్డ సందీప్, కొండా యాకన్న, అలిసేరి రవిబాబు, బి సురేష్, గుండా సురేష్,చెన్నోజు విజయ్ కుమార్,నరకుటి చలపతిరావు,,మునిగంటి అశోక్, వి రవితేజ, శివ గణేష్, బండి శ్రీనివాస్, గంధం రాజు ,కుమ్మరికుంట్ల శ్రీకాంత్, నూకల నవీన్ ప్రవీణ్, సురేష్, ఎం డి బషీర్,బొల్లం భరత్,నవీన్,రామ్మూర్తి,సందీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకి సకాలంలో ఎరువు ఇవ్వాలి..






**- దున్నపోతు ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు**

**- గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 26 (నిజం చెపుతాం)రాష్ట్రంలో కాంగ్రెస్, బి.జె.పీ లదొంగాటలో రాష్ట్ర రైతాంగం నడ్డి విడుస్తున్నారు. సకాలంలో ఎరువులు ఇవ్వక ఇచ్చామని ఒకడుఇవ్వలేదని ఒకడు డ్రామా లులాడుతూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్ముకుంటున్నారు. దీనిపై నిరసన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసనలు చేస్తే పోలీసులు అరెస్టులు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. అధికారులు పోలీసులు అధికార పార్టీకి బానిసలుగా మారారు. న్యాయం అడుగుతే అరెస్టులు అందుకే వినేవారు లేరు కనుక దున్నపోతు ద్వారా ప్రభుత్వానికి ఎరువులు ఇవ్వమని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్ ప్రేమ్ నాథ్ రెడ్డి కంచరవి ,స్టార్ రహీం, డేగ మహేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, ఆరిఫ్, గాడిదల మోహన్, బాల్ రాజ్ , నందిమల్ల సుబ్బు,అలీమ్ అనుపటి రాము,సంతోష్, ముని కుమార్, జెర్రీ , సాదిక్, వాటర్ మహబూబ్, ఖాదర్ , లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, తోట శ్రీను, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.11 కోట్లు నావైతే వేలిముద్రలు ఉండాలి కదా

స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) చెబుతున్న విషయాలు సినిమా కథలను మించి ఉన్నాయని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, కస్టోడియల్ విచారణ పేరుతో తనను అరెస్టు చేశారని ఆయన ఈరోజు విజయవాడ ఏసీబీ కోర్టుకు తెలిపారు. తనపై మోపిన అభియోగాలను పూర్తిగా ఖండిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా రాజ్ కసిరెడ్డి మాట్లాడుతూ, "లిక్కర్ స్కామ్‌లో నా పాత్ర ఎక్కడా లేదు. నా తప్పు లేకపోయినా, తప్పు చేసినట్లుగా నాపై తప్పుడు ఆధారాలను సృష్టించారు" అని ఆరోపించారు. తనపై ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, గతంలో ఏ కేసులోనూ

# 2యేండ్లలో మునుగోడు సస్య శ్యామలం

**- డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**



సంస్థాన్ నారాయణపురం,అగస్టు26,(నిజం చెపుతాం):చర్లగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపురం,చౌటుప్పల,మండల ప్రాంతం లో రైతంగానికి సాగు నీళ్లు అందించేందుకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డీ గారు ఇంజనీర్ బృందం,శాఖలా అధికారులచే నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు.శివన్నగూడెం నారాయణపురం,చౌటుప్పల,లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపురం మండలం వావిల్లపల్లి పరిధిలో ని గోసుగుండు అటవీ ప్రాంతంలో ఒకటిన్నర టీఎంసీ ల కేపాసిటీ సామర్థ్యం గల రిజర్వాయర్ ను నిర్మించి అక్కడి నుండి చౌటుప్పల్ మండల పరిధిలో ని దేవాలమ్మా నాగారం సమీపంలో 4 టీఎంసీ కాపాసిటి సామర్థ్యం గల మరో రిజర్వాయర్ ను నిర్మించి దాదాపు 65000 ఎకరాలకు పైగా సాగు నీళ్లు అందించవచ్చని,ఈ రిజర్వాయర్ ల కింద ఉన్నా లింక్ చెరువులను నింపి వందల ఎకరాలలో భూగర్భ జలాలు అభిరిద్ధులోకి వస్తాయని అన్నారు. ఇంద్రాసేన రెడ్డి నేతృత్వంలో రిటైర్ ఇంజనీర్ల బృందం గోసుగుండు ప్రాంతం లో పర్యటించి 1200 కోట్ల రూపాయలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదక పంపడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,లు కూడా శాఖ పరమైన అనుమతులు ఇవ్వడం జరిగిందంనారు,కొద్దీ రోజులోనే డి పి ఆర్,కోసం అధికారుల బృందం సర్వే పనులు మొదలు పెట్టె అవకాశం ఉందన్నారు.వచ్చే 2 యేండ్ల కాలంలో ఈ ప్రాంతాల్లో బీడు భూములను సాగులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల రిజర్వాయర్ నుండి చర్లగూడెం రిజర్వాయకు కృష్ణా నీళ్లు మల్లించడానికి 1800 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే రాజన్న కృషితో ప్రభుత్వ పరంగా అనుమతులు వచ్చాయని,పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు.మునుగోడు నియోజక ప్రాంతం కరువు సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి రైతుల పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రములో కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,సీనియర్ నాయకులు కత్తుల లక్ష్మయ్య,జక్కిడి బాల్ రెడ్డి, సుర్వి ముత్యాలు,కురిమిద్దె గోపాల్,కోన్ రెడ్డి నరసింహ,ఉప్పల రాజయ్య,కొర్ర రాములు నాయక్,మొగుడాల అబ్బయ్య,ముత్యాల గాలయ్య కుమ్మరి పాల అంజయ్య,పాలకూర్ల సహదేవ,రసమళ్ళ కృష్ణాస్వామి, రేవనపల్లి బిక్షపతి,ముత్యాల నరసింహ,తదితరులు,పాల్గొన్నారు.

# డాక్టర్ పెంటగట్ల మణికుమార్ కి మదర్ థెరిస్సా జాతీయ ప్రేరణ పురస్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రావులపాలెం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...ఆగష్టు 26..నిజం చెపుతాం న్యూస్.. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో సి.ఆర్.సి. పంక్షన్ హాల్లో మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ వారు 17వ వార్షికోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా జాతీయ ప్రేరణ పురస్కారలలో భాగంగా పవన్ కళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ డాక్టర్ పెంటగట్ల మణికుమార్ మదర్ థెరిస్సా జాతీయ ప్రేరణ అవార్డునుమదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ దిడ్ల కిషోర్, డాక్టర్ వడియర్ , సి.ఆర్.సి రూపకర్త విక్టరీ వెంకట్రామిరెడ్డి , సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణమ్మ ఇతర ప్రముఖులు చేతులు మీదగా మదర్ థెరిస్సా జాతీయ ప్రేరణ అవార్డును పవన్ కళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెంటగట్ల మణికుమార్ అందుకున్నారు.ఈ సందర్భంగా మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ దిడ్ల కిషోర్ మాట్లాడుతూ....పవన్ కళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ , గ్లోబల్ మానవహక్కుల సంఘం సమాచార హక్కు చట్టం-2005 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డా" పెంటగట్ల మణికుమార్ చేస్తున్న అనేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయుట, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో రక్తం 5600 పెషెంట్లు కు ఏర్పాటు చేయుట ,నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేయుట , వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులుకు దుప్పట్లు మరియు చీరలు పంపిణీ, అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమలు నిర్వహించుట, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు, స్కూల్ కిట్స్ పంపిణీ, భారతీయ చట్టాలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట, నిరుపేద కుటుంబాలకు హాస్పిటల్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయుట, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటలు చేయుట పలు ప్రజా సమస్యలు పరిష్కరించుట,కోవిడ్ టైంలో మాస్క్ లు,సానిటైజర్లు ,వలస కూలిలకు భోజనాలు పంపిణీ చేయుట , గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయుట, పంక్షన్లో మిగిలిన ఆహారాన్ని నిరుపేదలకు పంపిణీ చేయుట, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ స్కూల్ కిట్స్ పంపిణీ చేయడం, వంటి అనేక సేవా కార్యక్రమాలు గాను ఇప్పుడు వరుకు 533 పైగా జాతీయ అంతర్జాతీయ అవార్డులు 3 డాక్టరేట్లు అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సి. ఆర్.సి ప్రధాన కార్యదర్శి వీర రాఘవరెడ్డి , విక్టరీ వెంకటరెడ్డి, సిఐ రమణమ్మ శివ కుమార్, చంద్ర సుబ్బారెడ్డి , ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు..

# లయన్స్ ప్రొఫెషనల్ సభ్యుల చే మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




కాకినాడ, ఆగస్టు 26 (నిజం ప్రతినిధి):స్థానిక గంగరాజు నగర్ లో లయన్ రవికుమార్ గృహం వద్ద లయన్స్ కాకినాడ ప్రొఫెషనల్ సభ్యుల చే సుమారు ఐదు వందల మట్టి వినాయక విగ్రహాల ను ప్రజలకు అందజేశారు.మోహన్ విద్యాసంస్థల అధినేత లయన్ మోహన్ రావు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు పర్యావరణానికి చాలా మంచివని, ఎందుకంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వల్ల పర్యావరణం మరియు నీటి వనరులు కలుషితమవుతాయని, పిఓపి విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయి కాబట్టి, మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని అన్నారులయన్స్ క్లబ్ కాకినాడ రూరల్ అద్యక్షుడు కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూగత తొమ్మిదేళ్ల గా లయన్ రవికుమార్ ప్రతీ వినాయక చవితి కీ ప్రజలందరికీ ఈ మట్టి వినాయక విగ్రహాల ను అందచేయడం ఆయన కు ప్రకృతి పట్ల ఉన్న నిబద్ధత కు అభినందనలని అన్నారు. వినాయక విగ్రహాలు మట్టివి లేదా ప్లాంట్ బేస్డ్ విగ్రహాలు తెచ్చుకుంటే మంచిదని , ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నీటిలో కరగదని. కానీ మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోతాయని పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని,అలాగే ప్లాంట్ బేస్డ్ విగ్రహాల్లో విత్తనాలు ఉంటాయి కాబట్టి అవి నీటిలో కరిగకా మొక్కగా పెరిగి పర్యావరణానికి మేలు చేస్తాయని తెలిపారు.ప్లాస్టిక్ డెకరేషన్‌కి బదులుగా అరటిఆకులు, పువ్వులతో అందంగా అలంకరణ చేయవచ్చని. పూలతో గుమ్మాలను అలంకరించుకుని,తిరిగి వినియోగించుకోగలిగే క్లాత్ డెకరేషన్ ఐటమ్స్ వాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో నిమ్మకాయల వెంకటేశ్వర రావు బి వి ఎన్ రెడ్డి ద్వారంపూడి విపుల్ లయన్స్ సభ్యులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోరమండల్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ

కాకినాడ, ఆగస్టు 26 (నిజం ప్రతినిధి): సర్పవరం జంక్షన్ లో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కళ్ళు మిరిమిట్లు గొలిపే రంగురంగుల విగ్రహాల స్థానే మట్టి వినాయక విగ్రహాలను నిలపాలని గౌరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు మాధవి ,రత్నం ,మోహిని కుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ , ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కరాటే చాంపియన్ షిప్ లో డ్రాగన్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ..



జడ్చర్ల ఆగస్టు 26, (నిజం చెపుతాం)నాలుగు గ్రాండ్ ఛాంపియన్ షిప్ లు సాధించిన విద్యార్థి..భినందించిన బీసీ సమాజ్..హైదరాబాద్ లోని బోడుప్పల్ లో ఇటీవల జరిగిన నేషనల్ లెవల్ కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు డ్రాగన్ షోటోకాన్ మహబూబ్నగర్ అర్బన్ అధ్యక్షులు సీనియర్ మాస్టర్ ఎస్ కే .మోసీన్ తెలిపారు. ఈ పోటీల్లో నలుగురు విద్యార్థులు గ్రాండ్ చాంపియన్ షిప్ లు సాధించినట్లు తెలుపుతూ బాలుర పదేళ్లలోపు విభాగం లో ఎస్.అఖిలేష్, 14 ఏళ్లపైబడి విభాగంలో సాయి చరణ్, బాలికల్లో 14 ఏళ్లలోపు విభాగంలో ఫలక్, 14 ఏళ్లపైబడి విభాగంలో షాఫియా గ్రాండ్ చాంపియన్ షిప్ లు పొందినట్లు తెలిపారు. అదే విధంగా అయా విభాగాల్లో అఖిలేష్, జువేరియా హుస్నా, ఫలక్, షాఫియా, సాయిచరణ్ బంగారు పతకాలు, ఎండి మక్సూద్, కె.వరుణ్, అరోహి రజత పతకాలు, ఎం.విదిత్, రుబన్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు.ప్రతిభ చాటిన విద్యార్థులను బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డ్రాగన్ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ ఫౌండర్ సాలంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, మాస్టర్లు ఫహీమ్ అర్వాత్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.. కార్యక్రమంలో సామాజిక వేత్త జాన్, అశోక్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షునిగా కృష్ణ

జడ్చర్ల ఆగస్టు 26 (నిజం చెపుతాం) జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి పోటీలో 51 ఓట్ల గాను ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కృష్ణ 20 ఓట్లతో గెలుపొందారు జనరల్ సెక్రెటరీగా సుల్తాన్ ఏకగ్రీవంగా వైస్ ప్రెసిడెంట్ శేఖర్ జాయింట్ సెక్రెటరీగా మల్లేష్ ట్రెజరర్ గా ప్రభాకర్ ఎన్నికయ్యారు



# లక్ష్మారెడ్డి ఎందుకు అసమర్థుడో ఆధారాలు చూపుతా

**- అసమర్థుడు అన్నది లక్ష్మారెడ్డి కి నేనిచ్చిన బిరుదు**

**- అన్ని ప్రశ్నలకు జవాబులు చెబుతా**

**- లక్ష్మారెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల ఆగస్టు 26, (నిజం చెపుతాం)ముడా నిధులపై తాను చేసిన ఆరోపణకు ఆధారం చూపిన ఎమ్మెల్యే అసమర్థుడు అన్నది మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి తాను ఇచ్చిన బిరుదు అని, ఆయనను తాను ఎందుకు అసమర్థుడని అంటున్నానో దానికి తగిన ఆధారాలు చూపుతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. లక్ష్మారెడ్డి లేవనెత్తిన అన్ని ప్రశ్నలకూ తాను త్వరలోనే జవాబు చెబుతానని అన్నారు. ముడా ద్వారా జడ్చర్లకు రావాల్సిన నిధులను మహబూబ్ నగర్ కు వాడుకోవడానికి చేసిన తీర్మానంపై లక్ష్మారెడ్డి సంతకం చేసిన తీర్మానం ప్రతిని ఆయన తాను పాల్గొన్న నవాబుపేట సభలో ప్రజలకు చూపించారు. జడ్చర్లకు రావాల్సిన ముడా నిధులను లక్ష్మారెడ్డి మహబూబ్ నగర్ లో వాడుకోవడానికి అంగీకరిస్తూ సంతకం చేసారని ఈ కారణంగా జడ్చర్ల ప్రాంతం నష్టపోయిందంటూ అనిరుధ్ రెడ్డి చేసిన విమర్శలకు స్పందిస్తూ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇటీవల దద్దమ్మ.. అసమర్థుడు.. అంటూ పరుష పదజాలంతో అనిరుధ్ రెడ్డిని నిందించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నవాబుపేట మండల కేంద్రంలోని నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనిరుధ్ రెడ్డి ఈ అంశంపై స్పందించారు. ముడా కు గతంలో వచ్చిన 30 కోట్ల ఆదాయాన్ని జడ్చర్ల ప్రాంతంలో ఖర్చు చేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సి ఉండగా దీనికి భిన్నంగా లక్ష్మారెడ్డి అప్పట్లో మంత్రిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ మాటలకు తలొగ్గి ముడా నిధులు మొత్తం మహబూబ్ నగర్ పట్టణంలో అభివృద్ధి పనులు చేయడానికి వినియోగించుకొనే విధంగా తీర్మానాలు చేస్తే వాటిని ఆమోదిస్తూ లక్ష్మారెడ్డి సంతకాలు చేసారని పునరుద్ఘాటించారు. మొక్కల పెంపకం పేరుతో కోట్ల రుపాయల ముడా నిధులు మళ్లించారని చెప్పారు. తగిన ఆధారాలతోనే తాను ఈ మాట చెబుతున్నానంటూ గతంలో లక్ష్మారెడ్డి సంతకం చేసిన తీర్మానం ప్రతిని సభలో చూపించారు. ఈ తీర్మానంపై లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మాత్రమే సంతకాలు చేయగా అప్పట్లో దేవరకద్ర ఎమ్మెల్యేగా ఉన్న ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆ తీర్మానంపై సంతకం చేయలేదని ఆ విషయం ఈ తీర్మానం చూస్తే తెలుస్తుందని అనిరుధ్ రెడ్డి వివరించారు. లక్ష్మారెడ్డి ఇటీవల మీడియాతో మాట్లాడుతూ తనను అసమర్థుడు అని నిందించారని, అయితే అసమర్థుడు అన్నది తాను లక్ష్మారెడ్డి కి ఇచ్చిన బిరుదు అని పేర్కొన్నారు. తాను ఆయన లేవనెత్తిన అన్ని ప్రశ్నలకూ త్వరలోనే జవాబు చెబుతానని స్పష్టం చేసారు. కాగా గత 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డుకూడా మంజూరు కాలేదని, అర్హుల దరఖాస్తులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. “గతంలో ఎలక్షన్స్ ముందు కొబ్బరికాయలు కొట్టిన పనులు ఆగిపోయాయని కానీ తాను ఎమ్మెల్యేగా అయ్యాక పనులుప్రారంభమయ్యాయని, రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రతి పని పూర్తి చేస్తాను” అని హామీ ఇచ్చారు. నవాబ్ పేట్ మండలంలో 2074 కొత్త రేషన్ కార్డులు, 8999 పాత కార్డులకు ఆడిషన్ పూర్తయినట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే నేరుగా అందజేస్తారని తెలిపారు. దొండ్లపల్లి %-% నవాబ్ పేట్ మధ్య 20 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు పనులు 2 నెలల్లో పూర్తి కానున్నాయని చెప్పారు. నవాబ్ పేట్ లో 132%ఎజ% సబ్ స్టేషన్ మంజూరుకాగా దానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన విషయం గుర్తుచేశారు. బాలానగర్ మండలం పెద్దపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ పాఠశాల, జవహర్ నవోదయ విద్యాలయం, జడ్చర్ల సమీపంలో ట్రిబుల్ ఐటీ కళాశాల మంజూరును ప్రస్తావించారు. గతంలో ప్రజాహిత పాదయాత్ర ను ఫతేపూర్ మైసమ్మ దేవాలయం నుంచి తాను ప్రారంభించానని, త్వరలోనే ప్రజాహిత పాదయాత్ర %-% 2 ను మొదలుపెట్టి, దాని ద్వారా ప్రతి గ్రామంలోకి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అనిరుధ్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలోనే రేషన్ కార్డులు మంజూరైన లబ్దిదారులకు ప్రొసీడింగ్ లను, 28 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.ా

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ



గోవిందరావుపేట ప్రతినిధి జూలై 26 (నిజం చెపుతాం) గోవిందరావుపేట మండల చల్వాయి, గోవిందరావుపేట, పసర, బుస్సాపూర్, గాంధీనగర్ మరియు లక్నవరం గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిది లబ్ధిదారులు మొత్తం తొమ్మిది మంది లబ్ధిదారులకు నాలుగు లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ తో పాటుగా గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# 85 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గణేష్ మందిరం వినాయకుడు



జడ్చర్ల ఆగస్టు 26, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణం లోనే మొట్ట మొదటి గణనాథుని ఆలయం 1940 వసం. లో శ్రీ బాలగంగాధర్ తిలక్ పిలుపు ననుసరించి గుండప్ప ఆధ్వర్యంలో వినాయకుని నెలకొల్పిన గణేష్ మందిరం , గుండప్ప కాంపౌండ్ లో (85 వసంతాలు పూర్తి చేసుకున్న ఆలయం). గుండప్ప మరణం తరువాత అతని కొడుకు జీవన్ గుండప్ప ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాన్ని మండపాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు పూజ కార్యక్రమాలు తీర్థప్రసాదాలు భక్తులకు పంచడం జరుగుతుంది పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు గుండప్ప కుటుంబ సభ్యులుఈ సంవత్సరం ఆగస్టు 27వ తేదీ వినాయక చవితిలి ను పురస్కరించుకొని ఆలయం గణపతి పూజా కార్యక్రమాలు ఉంటాయని జీవన్ గుండప్ప తెలియజేశారు

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి





రామగుండం ఆగస్టు 26, నిజం న్యూస్ ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో పని చేయాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో ప్రజలు,బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా..సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్,సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఏవిదంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి,అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ, డిసిలు,మిస్సింగ్,ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు,పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ,నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి పాల్గొన్నారు.

# వినాయక మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**- పసర ఎస్సై అచ్చ కమలాకర్**

గోవిందరావుపేట ప్రతినిధి జులై 26 (నిజం చెపుతాం)గోవిందరావుపేట మండలంలో 27 తారీకు నుండి ప్రారంభం కాబోతున్న వినాయక చవితి పండుగ సందర్భంగావినాయక చవితి మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. ఎస్సై మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలో ప్రతి గ్రామంలో వినాయక మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల దగ్గర ఎలాంటి మత ఘర్షణలు గాని అల్లర్లు గాని జరగకుండా ప్రత్యేకమైన శ్రద్ధ మండపాలు నిర్వహించే వ్యక్తులే చూసుకోవాలని, పెద్దపెద్ద స్పీకర్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది గురి చేయరాదని, ప్రశాంత వాతావరణం లో వినాయక చవితి పండగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన గోవిందరావుపేట మండల వినాయక చవితి మండపాలను నిర్వహించే వ్యక్తులకు తెలిపారు

# బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు డిండి తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేత..

**- గ్రామాలలో నెలకొన్న సమస్యల పైన దృష్టి పెట్టాలి..**

**- కాంగ్రెస్ పాలనపైన ప్రజలల్లో అసంతృప్తి...**

**- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకం కోల్పోయింది..**

**- గ్రామాలలో సమస్యల సతమతం.**

**- డిండి బస్టాండ్ లో సీసీ రోడ్డు కరువైంది.**



డిండి ఆగస్టు 26, నిజంచెపుతాం:బీజేపీ పార్టీ పిలుపు మేరకు డిండి మండల తహసీల్దార్ శ్రీనువాస్ కి వివిధ సమస్యల పరిష్కారం కొరకై నేడు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా బీజేపీ పార్టీ డిండి మండల అధ్యక్షులు సింకారు సైదాజీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. డిండి మండలంలోని గ్రామాలల్లో మౌళిక సదూపాయాలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు.డిండి మండల కేంద్రములో బస్టాండ్ పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. డిండి బస్టాండ్ లో నాలుగు చినుకులు పడితే తడిసి ముద్ద అవుతుందని బస్టాండ్ బౌండరిలో ఏ మాత్రం కూడా శుభ్రంగా లేదని కనీసం సీసీ రోడ్డు కరువైందని తెలిపారు.మండలంలో ప్రధానంగా అనేక సమస్యలు నెలకొన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల మాటే మర్చిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని తెలిపారు. భూ భారతి ద్వారా ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. రైతులకు సరైన సమయంలో ఎరువులు అందజేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని వెంటనే వారికి సరిపడా ఎరువులు మరియు ప్రధానంగా యూరియా ఇవ్వాలని కోరారు. మండల కేంద్రంలో చట్టపరంగా ఇసుక కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి అందజేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా దేవరకొండ అసంబ్లీ కన్వీనర్ బిక్షపతి నాయక్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మేళ్ల సాయి కుమార్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సాయి గౌడ్, మరియు నాయకులు కూరాకుల రెణయ్య, చిరంజీవి, గణేష్, కిట్టు.. నవీన్ మరియు తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి






**- జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్.**

నేరేడుచర్ల, ఆగష్టు 26/నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మంగళవారం కార్మికుల సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు యారవ శ్రీను అధ్యక్షతన సమావేశం నిర్వహించారుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3వ మహాసభ,.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యల్క సోమయ్య గౌడ్, సంఘం గౌరవ అధ్యక్షులు పారేపల్లి శేఖర్ రావు లు మాట్లాడుతూ. ప్రభుత్వం కార్మికుల సంక్షేమ పథకాలు మరిచి కార్మికులను మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. కార్మికుల సొమ్ము కార్మికులకే ఖర్చు చేయకుండా,వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదోవ పట్టిస్తుందన్నారని.కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే పరిష్కరించుకోవడానికి కార్మికులంతా ఒకే తాటిపై ఉండాలన్నాని పోరాటానికి సిద్ధంగా ఉండాలనే లక్ష్యంతో జరుగుతున్న మండల మరియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు యారవ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, కోశాధికారి గుంజా రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,గౌరవ సలహాదారులు షేక్ చిన్న ఖాజావలి,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నె ఊర చెరువు సంఘ సభ్యుల సమావేశం

**- చేపల చెరువులో దొంగలను నియంత్రించాలి.**



నేరేడుచర్ల, ఆగష్టు 26/నిజం చెపుతాం న్యూసనేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె సొసైటీ సభ్యుల సమావేశ మంగళవారం నిర్వహించారు ఈ సమావేశంలో గత నలబై ఏండ్ల నుడి కాంట్రాక్టర్ల చెరలో బలైనామని ఈ సంవత్సరం చెరువు సంఘ సభ్యులమే చేప పిల్లలను పోసి పెంచుతున్నామని. చేపలను దొంగలు విపరీతంగా దొంగిలించి నష్ట పరుస్తున్నారని. పేద మత్స్య కారులమైన మా పట్ల సంబంధిత శాఖాధికారులు తగు రక్షణ నిమిత్తం ప్రభుత్వానికి తెలియజేయాలని సొసైటీ సభ్యులు విన్నవించారు. ఈసమావేశంలో ఇంజమూరి వెంకటయ్య సిరికొండ మట్టయ్య సిరికొండ నాగయ్య యామగాని లచ్చయ్య సిద్ధపంగు సోమయ్య రాచూరి సురేష్ యామగాని రాంబాబు వలదాసు వేణు వలదాసు రాంబాబు కుక్కడపు ఉసేన్ చిలకరాజు జాన్ యామగాని వెంకట రమణ యడవెల్లి శ్రీను యడవెల్లి చంద్రయ్య సిరికొండ మధు కొత్త నాగయ్య యామగాని సతీష్ ఇంజమూరి శ్రవణ్ వగ్గు సైదులు సిరికొండ భిక్షం సిరికొండ నాగేశ్వరరావు యామగాని నరేష్ యామగాని సతీష్ తదితరులు హాజరయ్యారు.

# విధులను బహిష్కరించిన న్యాయవాదులు



హుజూర్ నగర్ ఆగస్టు 26 నిజం చెపుతాం న్యూస్ తరచుగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ హైదరాబాదులోని కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తన్నీరు శ్రీకాంత్ పై దుండగులు దాడి చేసి అతనిని తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్యగా అభివర్ణించారు. చట్ట పరిధిలో చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గం అన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. తమ విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించవలసిందిగా అభ్యర్థిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు న్యాయవాదులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు వట్టికూటి అంజయ్య, కమతం నాగార్జున, ఉదారి యాదగిరి, నాగేష్ రాథోడ్, శ్రీను నాయక్, వెంకటేష్ నాయక్, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, చనగాని మహేష్, బుడిగె నరేష్, అడవి రాముడు, రామినేని వెంకటేష్, కుక్కడపు సైదులు, శంకర్ నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, దాసరి మోహన్, కుక్కడపు నరసింహారావు, జుట్టుకొండ సంధ్య, రామారావు, మద్దుల నాగేశ్వరరావు, మంత్రిప్రగడ నరసింహారావు, నాగపాష తదితరులు పాల్గొన్నారు.

# డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్ ఆగస్టు 26 నిజం చెపుతాం న్యూస్ డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోహుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని టౌన్ హాల్ నందు మదర్ తెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మనదగ్గపాటి బాబురావు మాట్లాడుతూ మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. దేశం కాని దేశం వచ్చి తల్లి, తండ్రి లేని అభాగ్యులను అక్కున చేర్చుకుని చేరదీసి కన్న తల్లి లాగా సేవ చేసిన మదర్ తెరిసా భారతరత్న అవార్డు గ్రహీత భారతదేశం లోని కలకత్తా నగరం లో మురికివాడలలో ఎంతో మంది అనాథ పిల్లలకు చదువు చెప్పడంతో పాటు అదేవిధంగా వికలాంగులకు,రోగులకు, కుష్టు వ్యాధి వ్యాధిగ్రస్తులకు సేవ చేశారు "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నినాదం చాటి చెప్పిన మానవతా మూర్తి భారతరత్న గ్రహీత మదర్ తెరిసా ప్రేమ శాంతిని దేశంలో నెలకొల్పింది. ఈ ప్రపంచంలో ఐకమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతో మంది అనాథలకు అక్కను చేర్చుకొని ప్రేమను పంచిన మదర్ తెరిసా జయంతి సందర్భంగా డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవత గుణం గల ప్రేమను పంచ శాంతి మూర్తికి ఇవే మా ఘననివాళులు ఈ కార్యక్రమం లో పాల్గొన్న ట్రస్ట్ సభ్యులు పిఎన్ఆర్‌టైలర్ పాశం నరసింహారావు కామల్ల రాజా బండి నాగేశ్వరరావు కోల్లపూడి ప్రవీణ్ షేక్ హన్ను కొల్లూరి. చిట్టినెమ్మది మహేష్.. గోపి.. రాజేష్. నాగుల్ మీరా.. జయరాజు జయమ్మ లలితమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కె.వి.కె శాస్త్రవేత్తల ద్వారా వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు అవగాహన

౹నేరేడుచర్ల, ఆగస్టు 26/నిజం చెపుతాం న్యూస్: మండలంలోని దిర్శించర్ల రైతు వేదికలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సంస్కృతీ యూనివర్సిటీ ఉత్తర్ ప్రదేశకి చెందిన బియస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులకు గ్రామీణ వ్యసాయ విధానాలు, స్థితిగతులపై కేనికే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్స్, సుగంధి లు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామస్థులతో ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, డయాగ్రమ్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామం యొక్క వనరులు, భౌగోళిక ప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న యజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఎక్కవ శాతం ఒకే పంట పండిస్తున్నారని, దాని ద్వారా భూసారం తగ్గి చీడపీడలు పెరిగి దిగుబడులు తగ్గుతాయని, తప్పని సరిగా పంట మర్పిడి విదానాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో దిర్శించర్ల క్లస్టర్



.ఈ.ఓ. అన్వేష్, మనోజ్, కేదార్నాథ్, అరుణ్కుమార్, ప్రణీత్ కుమార్, సైదులు, శ్రీను, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, నరసయ్య, ఆదినారాయణ, రవి, నాగుల్ మీరా, సాయి రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకవిగ్రహాలను పూజిద్దాం

**- తహసీల్దార్ సైదులు.**

నేరేడుచర్ల, ఆగస్టు 26 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల వినాయక చవితి పండగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని మంగళవారం నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి లు అన్నారు. ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పూజించుకోవాలని సూచించారు. రంగు, రంగు విగ్రహాలతో వాతావరణం, నీరు కలుషితం అవుతుందన్నారు. సూర్యాపేటకు చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు, యువతకు పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమిల తయారీ విధానంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో మట్టి విగ్రహ ప్రతిమలను తయారు చేయించారు. కార్యక్రమాల్లో



క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్, జంపాల వెంకన్న, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్, తహసీల్దార్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా 127 వ జన్మదిన వేడుకలు

హుజూర్నగర్ మండలం ఆగస్టు 26 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)
హుజూర్నగర్ మండలం వేపల్ల సింగారం గ్రామంలో నోబెల్ బహుమతి గ్రహీత పద్మశ్రీ మదర్ తెరిసా 127వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మదర్ తెరిసా యువజన సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీను అధ్యక్షతన ఈరోజు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించి వారు మాట్లాడుతూ ఆమె సేవలు ఎంతో ఘన నియంగాగా ఉన్నవి ఎందుకంటే ఎక్కడో యుగోస్లేవియు దేశంలో పుట్టి మన దేశమైన కలకత్తా నగరంనికి వచ్చి కుష్టి వ్యాధిగ్రస్తులకు ఎంతో గొప్ప సేవ చేశారు ఒక తల్లిగా అక్కగా



ప్రేమ చూపించి వారిని అక్కకు చేర్చుకొని వారికి సేవ చేయటం జరిగింది అటువంటి మహానీయురాలు జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉ ందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీవైస్ చైర్మన్ నందిగామ పెద్ద వెంకటేశ్వర్లు చడపంగు చిన్న వెంకటేశ్వర్లు కామల్ల రాజా హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి డాక్టర్ చడపంగు విజయ్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు పేరుపంగు అశోక్ కుమార్ చిలకవినోద్ కుమార్ నందిగంవిద్యాసాగర్ రవికుమార్ ఆదాం మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మట్టి గణపతే మహా గణపతి

**- మట్టి గణపతినే పూజిద్దాం రంగు విగ్రహాలను మానేద్దాంమాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమబాబు-**

కోదాడ, ఆగస్టు 26 ( నిజం చెపుతాం )మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నివాసంలో 500 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు పట్టణంలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు అన్ని జాగ్రత్తలు పాటించి పూజలు జరుపుకోవాలని అన్నారు అదేవిధంగా ప్లాస్ట ఆఫ్ ప్యారిస్ తో రంగురంగుల రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కలుషితమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని కనుక మట్టి తో తయారు చేసిన విగ్రహాలనే వాడాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ టిపిరిశెట్టి రాజు, కాజా గౌడ్,ఒంటి పులి రమా, శ్రీనివాస్



ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు లైటింగ్ ప్రసాద్ నెమ్మాది, దేవమణి, ప్రకాష్ బాబు మేకపోతుల సత్యనారాయణ, గంధం పాండు, ఆర్ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ రమేష్, పారా వెంకటేశ్వరరావు మల్లు నాగిరెడ్డి, తోకల విజయ, చామర్తి బ్రహ్మం వేమూరి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పిహెచ్సి సూపర్వైజర్ భోగ ప్రకాష్ సేవలు అభినందనీయం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 26( నిజం చెపుతాం) ప్పల్ పిహెచ్సిలో , పిహెచ్సి సూపర్వైజర్ గా భోగ ప్రకాష్ సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు పదోన్నతి పై ఎక్స్టెన్షన్ ఆఫీసర గా వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పదోన్నతి పై వెళుతున్న భోగ ప్రకాష్ గొంగిడయ్య లకు శాలువాతో సత్కరించి వారి సేవలు చాలా అభినందనీయమని ఉ ప్పల్ పిహెచ్సి అంటే భోగ ప్రకాష్ అని ఒక ప్రత్యేక మార్కు వేసుకున్నారని పార్టీలకు అతీతంగా ఏ నాయకులు వచ్చినా సమాన భావంతో చూసే ఏకైక వ్యక్తి అని ఉప్పల్ పిహెచ్సి ని తన విశిష్ట పనితనంతో ఎన్నో అవార్డులు ఉప్పల్ పీహెచ్సీకి వచ్చిన విషయంలో, తన కృషి ఎంతో ఉందని కొనియాడారు, ఉప్పల్ పిహెచ్సి భోగ ప్రకాష్ ను ఎప్పటికీ మరిచిపోదని తాను ఎక్కడ పనిచేస్తున్న అక్కడ సహ ఉద్యోగులు మంచి మిత్రుని పొందుతారని మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిని ఉప్పల్ కి



పిలిపించుకుంటామని అన్నారు కార్యక్రమంలో ఉప్పల్ పిహెచ్సి వైద్య అధికారి సౌసల్యారాన్ని పీహెచ్సీ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన....

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 26 ( నిజం చెపుతాం) ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలి దగ్గర నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నది. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ అవసరం ఉ ంటాయి కళాశాలలు సర్టిఫికెట్స్ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నాయి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకోస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యారంగం గురించి పట్టించుకోవడం లేదు అని ఎన్నికల సమయంలో మాత్రమే విద్యార్థులుగుర్తుకు వస్తారని రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు , హాస్టళ్లకు పక్కా భవనాలు లేక



విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యారంగంలో అన్ని సమస్యలే వున్నాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రి గా వుండి విద్యారంగంలో వున్న సమస్యలన్నింటినీ గాలికోదిలేసాడు అని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన నిద్ర నుంచి మేల్కొని విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్ నగర్ కార్యదర్శి సతీష్, ఇంతియాజ్ నగర కళామంచి ఇన్చార్జ్ రేణుక, సాయి కాలేజ్ ప్రెసిడెంట్ మురళి, ఎస్విఎస్ కాలేజ్ ప్రెసిడెంట్ తరుణ్ నమాజీ, రవి, అరుణ్, ఆదర్శ్, సంతోష్, అనిల్, సందీప్, ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 ( నిజం చెపుతాం) నారాయణపేట పట్టణంలో మొదటి విడుత లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి స్థానిక సివిఆర్ భవన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 33 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. రాబోయే మూడేళ్లలో పక్కా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇండ్ల మంజూరులో కానీ బిల్లు వచ్చినప్పుడు కానీ ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసయ్య, మేనేజర్ అజీమ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం,



నాయకులు మహిమూద్ ఖురేషి, అమీరుద్దీన్, అనిల్, వకీల్ సంతోష్, శారద తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు తెల్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి...

**- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 ( నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికలలో కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు తెల్చాకనే ఎన్నికలకు వెళ్లాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాగుడాకుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కోర్టు తీర్పును సాకుగా చూపి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయ కుండా బిసిలను మోసం చేస్తు న్నదని అన్నారు.వాస్తవానికి రాష్ట్రాలకు ప్రత్యేక హక్కుల ను రాజ్యాంగం కల్పించిందనీ ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16 (4)ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా, ఇతర సామా జిక వర్గాలకు తగిన ప్రాతిని ధ్యం లేదని భావిస్తే వారికి సరైన ఆధారాలను గుర్తిస్తే ( జనాభా లెక్కలు ఇతర శాస్త్రీయమైన ఆధారాలు) రిజర్వేషన్లు కల్పించవ చ్చునని అన్నారు.రాష్ట్రంలో కుల గణన ద్వారా ఇప్పుడు సరైన ఆధారాలు జనాభా లెక్కలు శాస్త్రీయంగా తేలా యి కాబట్టి నిశ్చితంగా రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు అమ లుపరచవచ్చున్నారు. అలాగే ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్ల విష యంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నా యన్నారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992 ) ఆర్టిక ల్ 243 (ఓ) ద్వారా



స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల ఏర్పా టు నియోజకవర్గాల రిజర్వేష న్లు వాటికి సంబంధించిన వివాదాలను న్యాయస్థానా లలో సవాలు చేయకూడదు అనే నిబంధన చేర్చారనీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రంలో తక్షణ మే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలా కాదని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామనడం చూస్తే బిసి లను మోసం చేయడమేనని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు ప్రకటించాకనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.42 శాతం రిజర్వేష న్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళితే బిసిలు . కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# పీర్జాదిగూడలో వాడవాడల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ






**- కార్పొరేషన్ పరిధిలో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు**

**- మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ అధికారులకు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 26 (నిజం చెపుతాం శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే నినాదంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని కాలనీలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు,ఎమ్మార్వో హసీనా,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కాంగ్రెస్ నాయకులు అల్వాల దేవేందర్ గౌడ్,డి ఈ సాయినాథ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్ రేఖ,వర్క్ ఇన్స్పెక్టర్ తిరుపతి,వార్డ్ ఆఫీసర్ జీవన్ రెడ్డి ఇతర మునిసిపల్ అధికారులతో కలిసి పాల్గొని ఆయా డివిజన్లలో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని డివిజన్లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, కార్పొరేషన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ పీర్జాదిగూడ ప్రజలందరికీ తుంగతుర్తి రవి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ సమావేశం




**- ఎల్లగౌని ప్రకాష్ గౌడ్ కన్వీనర్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి కమిటీ**

**- అధికారులను కలిసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 26( నిజం చెపుతాం)భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశంలో ఉప్పల్ శాఖ పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది అందులో భాగంగా ఉప్పల్ శాఖ కో కన్వీనర్ లు గా వర్కాల రాజేందర్ గౌడ్, చిలుగూరి శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగింది డివిజన్ ఇంచార్జిగా ఈదులకంటి నవీన్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంచార్జ్ రావుల అఖిలేష్ గౌడ్, మీడియా ఇంచార్జి గా దువ్వల రమేష్, వేహికల్ ట్రాన్స్పోర్ట్ శ్రీరామ్ విజయ్ లను ఎన్నుకోవడం జరిగింది. అలాగే వినాయక నిమజ్జన కొలను ను ఉత్సవ సమితి సభ్యులు వివిధ శాఖల అధికారులతో కలవడం జరిగింది,ఆ తరువాత పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు జిహెచ్ఎంసి ఈ ఈ హరిలాల్ వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తుల కోరిక మేరకు జిహెచ్ఎంసి వినాయక నిమజ్జనం కొలను వద్ద స్వాగత వేదిక స్థలాన్ని సందర్శించి పోలీసు అధికారుల సూచన మేరకు జూడియో ఎదురుగా ఫర్నిచర్ షాప్ ముందు పంచర్ షాప్ పక్కన స్థలాన్ని వారు చూపించడం జరిగింది, అందరి ఆమోదయోగ్యం తో స్వాగత వేదిక స్థలమును ఖరారు చేస్కోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి పెద్దలు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ రావుల బాలకృష్ణ గౌడ్ బొంగు రమేష్ గౌడ్ డాక్టర్ శిల్పా రెడ్డి మార్నెని ఫణిందర్ , రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, సింగారం కార్తీక్, బోరంపేట మురళి కృష్ణ,తీగ విట్టల్ రావ్, నామ శ్రవణ్, దువ్వల రమేష్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన ఉప్పల్ డివిజన్ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 26 (నిజం చెపుతాం) జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉప్పల్ లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు ఉప్పల్ బస్టాండ్ పక్కన గల వెంకటేశ్వర టెంపుల్ కమాన్ వద్ద గురువారం గణపతులను రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ఈగ ఆంజనేయులు ముదిరాజ్ తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,మహంకాళి రాజు ముదిరాజ్ మాశెట్టి రాగవేందర్ గుప్తా కాయ హనుమంత్ బోడిగా మల్లేష్ గౌడ్,తోకట రాజు,కావాలి రాము ముదిరాజ్,రంగుల్లా శేఖర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు



# హైదరాబాద్ సిటీ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

**హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనమల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న ఏసు..**

తల్లాడ ఆగస్టు 25 (నిజం చెప్తును) ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణమందు హైదరాబాద్ సిటీ కోర్టు జడ్జిగా జాబు సంపాదించినటువంటి జడ్జి బిందు మేడం మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న ఏసు చిన్న వయసులో జడ్జి జాబు సంపాదించినటువంటి మాములు విషయం కాదు తండ్రి కాటూరి సంజీవరావు సీనియర్ న్యాయవాది వారి కుమారుడు సీనియర్ న్యాయవాది కుమార్తె సివిల్ జడ్జిగా ఈరోజు ఆ కుటుంబంలో ఒక ఉన్నతమైన చదువులతో ముందుకెళ్ళినటువంటి




ఆ కుటుంబానికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మీ యొక్క సేవలు నా రాష్ట్రానికి గుర్తింపుగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నాను అదేవిధంగా ప్రజల పట్ల మీరు న్యాయం చేయాలని కోరుకుంటూ ఉన్న

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ..

**హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న యేసు,..**

తల్లాడ ఆగస్టు 25 (నిజం చెప్తాను) ఈరోజు తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నారై సహకారంతో సోమవారం 100 మంది నిరుపేదలకు దుప్పట్లో పంపిణీ చేశారు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్ ఎంపీడీవో సురేష్ బాబు ఎస్సై వెంకటేష్ ఈవో కృష్ణారావు చేతుల మీదగా నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగినది ఈ రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమంలో చేసినటువంటి జర్నలిస్ట్ లను మండల అధికారులు అభినందించినారు అదేవిధంగా జర్నలిస్టులు మండల అధికారులకు కూడా శాలువాలతో సన్మానించడం కూడా జరిగినది ఈ యొక్క సేవా కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దిగ్గిదేవర అజయ్ కుమార్ షేక్ ముస్తఫా మునుకూరు అప్పిరెడ్డి



మోదుగు జయరాజ్ రోబో చారి యాకూబ్ మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంతటి గొప్ప కార్యక్రమాలు చేయటం చాలా మంచిదని చెప్పడం జరిగినది రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయటానికి ముందుకు వస్తామని చెప్పడం జరిగినది

# మణుగూరు ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా...

**- ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఈనెల 29న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మణుగూరు ఏరియా లోని సింగరేణి కోల్ మైన్స్ లో పని చేస్తున్నటువంటి ఎస్ఎంఎస్ కంపెనీలో టెక్నీషియన్, ఆపరేటర్స్ ట్రైనింగ్ ఉద్యోగాల కోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎంఎస్ కంపెనీకి చెందిన



ప్రతినిధులు నేరుగా విచ్చేసి అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు ఐటిఐ పూర్తి చేసిన ఎలక్ట్రిషన్, ఫిట్టర్,డ్రాఫ్స్ మెన్ సివిల్, సర్వేయర్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్ కోర్సులు పూర్తి చేసిన వారు హాజరు కావాలన్నారు. అదేవిధంగా 18 నుంచి 21 సంవత్సరంలోపు వయసు కలిగిన వారు మాత్రమే అర్హులన్నారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

# గ్రామ గ్రామాన పనుల జాతర సంబరాలు...



జనగాం జిల్లా ఆగస్టు 26 ( నిజం చెపుతాం):ఊరురా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు. లింగాల ఘనపూర్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.ఏడాదిలో దేవాదుల పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా లింగాల ఘనపూర్ మండలం లోని కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, లింగాల ఘనపూర్, నెలపోగుల, కొత్తపల్లి, వడిచర్ల, నెల్లూట్ల గ్రామాలలో 2కోట్ల 75లక్షలతో ఎస్సి కాలనీలలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలోనియోజకవర్గ ప్రజలకు సాగు నీటిపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చానని, దానికి అనుగుణంగానే ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అనేక సార్లు నీటి పారుదల శాఖ అధికారులతో దేవాదుల ప్రాజెక్టుపై సమీక్షా సమావేశాలు నిర్వహించానని తెలిపారు. దేవాదుల ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లక్షా 20వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని దానికి చేపట్టాల్సిన పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికీ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ ప్రధాన కాలువ సిసి లైనింగ్ కు 150కోట్లు మంజూరు చేయించానని అన్నారు. ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పుడు ఆ కాలువ ద్వారానే నవాబ్ పేట రిజర్వాయర్ కు నీళ్లు తీసుకురాగాలిగమని వెల్లడించారు. అలాగే అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద 38వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలలో 18వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. మొట్టమొదటి సారిగా జీడికల్ దేవస్థానం చెరువుకు గోదావరి జలాలు తీసుకు వచ్చానని అన్నారు. గండి రామారం కుడి కాలువ ద్వారా 5వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు 26కోట్లతో చేపట్టిన పనులు పూర్తి అయ్యాయని ఈ నెల 29 లేదా 30న లిఫ్ట్ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్యాకేజీ 6 ఫెజ్ 3 ద్వారా నాలుగు నియోజకవర్గాలలో 80వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని దీనిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 1015కోట్ల తో ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే మంజూరు వస్తుందని వివరించారు. ఏడాదిలోపు ఈ పనులన్నీ పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో, తహసీల్దార్, పీఆర్ డీఈ, ఎంపిడివో, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షైన్ హై స్కూల్ లో వినాయక చవితి సంబరాలు...

బోనకల్ ఆగస్టు 26 నిజం చెపుతాం షైన్ హై స్కూల్ లో వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు .చిన్నారులు కూరగాయలు, పండ్లు, పప్పులు, మట్టి, పసుపు, పిండి, చెక్క తోటి అనేక రకాల బుజ్జి గణపతుల్ని తయారు చేసారు..ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ వినాయక చవితి గొప్పతనాన్ని వివరిస్తూ చిన్నారులను అభినందించారు అలాగే పిల్లల్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్. యువరైతు మృతి..

చర్ల ఆగస్టు 26( నిజంచెపుతాం) విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా యువరైతుమృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం జరిగింది కుర్నపల్లి గ్రామానికి చెందిన సోయం వీరాస్వామి పొలం వద్ద విద్యుత్ మోటారు ఆన్ చేస్తున్న సమయంలో. మోటర్ స్టార్టర్ షార్ట్ సర్క్యూట్ కావడంతో వీరస్వామి పడిపోయాడు పక్క పొలంలో ఉన్న రైతు. మనోహర్ అది గమనించి అతనిని ప్రమాదం నుంచి కాపాడే ప్రయత్నం చేయగా అతనికి కూడా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం తప్పింది మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు . పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు .



# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం..

**-రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, ఆగస్టు 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలగకూడదని మట్టితో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతిఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని అన్నారు. గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవించాలి అని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్ వాసులందరికి ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్




శ్రీకళ, బస్వయ్య, సుజాత, చంద్రకళ, రోజా, కళ్యాణి, కుమారి, లక్ష్మి, గౌసియా, కుటుంబరావు, మోహన్ రావు, కుమార్, హనుమంత్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి వినాయక చవితి శుభాకాంక్షలు...

**-టీడీపీ శేరిలింగంపల్లి నాయకులు యం.ఆర్.కే చౌదరీ**

శేరిలింగంపల్లి, ఆగస్టు 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలకి తెలుగు దేశం పార్టీ నాయకులు యం.ఆర్. కే చౌదరీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకి, పాత్రికేయ మిత్రుల కి,అధికారులకు, అనధికారులకు, ప్రజా ప్రతినిధులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించాలని ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలనీ ఆశిస్తూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సామూహిక, సామరస్య వాతావరణం లో జరుపుకునే ఈ అపూర్వమైన చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# జన్నారం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన పేదల గ్రామీణ సంఘం నాయకులు!!





జన్నారం,ఆగస్టు 26,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని గాంధీనగర్ కాలనీ సమీపంలోని సర్వేనెంబర్ 72 .73. 74 లలో మూడు ఎకరాల సీలింగ్ భూమి ఉన్నదని ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఆ భూమిని కేటాయించాలని జన్నారం మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి కి పేదల గ్రామీణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామీణ పేదల సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలావత్ రామదాసు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక నానా ఇబ్బందులకు గురవుతున్న పేద ప్రజలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించాలని వారు కోరారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి ధారంగుల ఎల్లయ్య,జిల్లా సహాయక కార్యదర్శి బోడ కిషన్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు ఎనుముల నరసయ్య,జిల్లా నాయకులు చందం రాజమౌళి, జిల్లా నాయకురాలు దేవరకొండ సంధ్య మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం!!

**- బీజేపీ మండల అధ్యక్షులు- గుండవరపు మధుసుదన్ రావు**



జన్నారం,ఆగస్టు 26,(నిజం చెపుతాం న్యూస్) ఈరోజు బిజెపి రాష్ట్ర పార్టీ మేరకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ ఈరోజు జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మండల రెవెన్యూ ఆఫీసు వరకు ర్యాలీగా వెళ్ళడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని వాటిని వెంటనే అమలు చెయ్యాలని, మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి మరియు 133 కెవి లైన్,మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి,మరియు రోటి గూడ బండ ఒర్రె దగ్గర కొత్తగా బ్రిడ్జి నిర్మించాలి,జన్నారం నుంచి కవ్వాల్ వరకు రోడ్డు నిర్మాణం, బాదం పెల్లి వద్ద కల్వర్టు చింతగూడెం లక్ష్మీదేవి రోడ్డు మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ సిస్టం ఇరువైపులా డ్రైనేజీ అర్హులైన పేదలకుఇందిరమ్మ ఇల్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జన్నారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం అందచేయడం జరిగింది.జన్నారం మండల కేంద్రంలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాల రాకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పై డిమాండ్స్ అన్నిటిని వెంటనే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుండవరపు మధుసూధన్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య,మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,జగన్,నాయకులు జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షులు అజ్మీరా బద్రి నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ యాదవ్,మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు బోడ తిరుపతి,ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్,జిల్లా నాయకులు గోలి చందు,శక్తి కేంద్రం ఇన్చార్జి భూక్యా సదాసింగ్,మాజీ మండల అధ్యక్షులు మందపల్లి వీరచారి,దేవునిగూడెం బూత్ అధ్యక్షులు కందుల రమేష్,పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం,రమేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సెప్టెంబర్ 2న మహా గర్జన సన్నాహక సభకు మందకృష్ణ మాదిగ రాక




ఇచ్చోడ ఆగస్టు 26,( నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సెప్టెంబర్ 09న పెరేడ్ గ్రౌండ్ హైదరాబాదులో మహా గర్జన నిర్వహిస్తున్న నేపథ్యంలో 20 నెలలుగా పెండింగ్ లో ఉంచిన ఆసరా చేయుత పెన్షన్లు ప్రభుత్వం వెంటనే పెంచాలని రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా వచ్చే నెల 2 న ఇచ్చోడ మండల కేంద్రానికి మధ్యాహ్నం 3 గంటలకు రాబోతున్నారు.వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని వృద్ధులు, వితంతువులు ,ఒంటరి మహిళలు, చేనేత,గీత, బీడీ కార్మికుల పెన్షన్ 4000లకు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 లకు పెన్షన్ పెంచాలని, పెన్షన్ పెంచడం పట్ల సియం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆసరా చేయుత పెన్షన్ దారులు పెద్ద ఎత్తున ఈ యొక్క భారీ మహా గర్జన సన్నాహక బహిరంగ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, దుబ్బాక సుభాష్ మాదిగ, సిరిసిల్ల భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ, ఎర్రన్న మాదిగ, కొల్లూరి శేఖర్, రేణిగుంట సురేష్, దర్శనాల పోశెట్టి, ఆరేపల్లి రవి, ముదిగనిపల్లి శ్రీను, రాకేష్, ఆడేళ్ళు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతమైన ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం..

**- నూతన ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీ నాయకులు..**
**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..**
**- టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు**
**- మధిర ప్రజల సాక్షిగా ప్రమాణస్వీకారం చేసిన నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం**



మధిర ఆగస్టు 26 నిజం చెపుతాం సోమవారం సాయంత్రం మధిర రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకారం విజయవంతమైనది. నూతన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు విద్యా సంస్థల అధినేతలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నారని వారి సమస్యల పట్ల కూడా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై అనేక వార్తలు అందిస్తూ ఉన్న జర్నలిస్టులకు వారి సమస్యలను తప్పకుండా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మధిర కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కమిటీకి ఎల్లప్పుడు అండగా ఉంటామని మారిన సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా సిపిఐ,సిపిఎం నాయకులు బెజవాడ రవిబాబు, రామ నరసయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు ఎప్పుడు పీడిత జాతి సమస్యలపై అణగారిన వర్గాల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ఉండాలని ఆ దిశగా మీ వార్తలు అందించాలని సూచించారు మీ సమస్యల పట్ల మీకు అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు జిల్లా నాయకులు మొండితోక జయాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రజల పక్షాన జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు లంకా కొండయ్య కొన్ని గీతాలు జర్నలిస్టుపై పాటల పాడి ఆలోచింపజేశారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయండి...**
**ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి జివి, అరుణ్...**

మధిర నియోజకవర్గం లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవి కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మధిరలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంతవరకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని జర్నలిస్టుల ప్రధాన సమస్య అయినా ఇండ్లు ఇళ్లస్థలాలు ఇవ్వలేదని అదేవిధంగా ప్రెస్ క్లబ్ కు కార్యాలయం ఏర్పాటుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.

**నూతన ప్రెస్ క్లబ్ ను ఘనంగా సన్మానించిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు...**

మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ ను మధిర పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు పెద్దలు స్వచ్ఛంద సంస్థ, విద్యాసంస్థలు, న్యాయవాదులు, నాయకులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, పెద్దలు పుతుంభాక శ్రీకృష్ణ ప్రసాద్, సిపిఎం నాయకులు పడకండి మురళి మంద సైదులు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, పాటిబండ్ల సత్యంబాబు,బిజెపి నాయకులు కృష్ణారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అంజన బాబు, టిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు రంగశెట్టి కోటేశ్వరరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి హెచ్.పీ గ్యాస్ అధినేత దోసపాటి కల్యాణి, టిడిపి నాయకులు చేకూరు శేఖర్ బాబు, రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు సామాజిక సేవకులు లంకా కొండయ్య, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు తమ్మారపు బ్రహ్మం కోశాధికారులు కాకరపర్తి శ్రీనివాసరావు ఎడవల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్ వంగూరి గోపి, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయక కార్యదర్శు సుధీర్, వాకధాని వాసు,మహంకాళి వెంకట శ్రీనివాసరావు, చారు గుండ్ల నరసింహమూర్తి, బాణాల రామకృష్ణ, గంగాధరి రామ్. ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలను సాగుతో నెలసరి ఆదాయం

**- జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య**



నాగారం ఆగస్టు 26. నిజం చెపుతాందీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు.మంగళవారం నాగారం గ్రామం లో గుంతకండ్ల సురేష్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో ఆయిల్ పామ్ నాటే కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.అనంతరం ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అనితెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికిరూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.నమ్మకమైన నీటి వసతి గల రైతులులాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకుసూచించారు ఆయిల్ పామ్ తోటలు సాగుచేయాలనుకున్నఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి వి ప్రమిత,పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ జే హరీష్,ఉద్యాన విస్తరణ అధికారులు రంగు ముత్యం రాజు, ఏ ప్రభాకర్ఫీల్డ్ ఆఫీసర్ పై అశోక్,, క్షేత్ర సహాయకులు సందీప్, రైతులు గుండాగాని అంబయ్య గౌడ్, పాశం యాదవ రెడ్డి, పెసర సోమిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రమదా , సునీత తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా షెల్టర్ కిట్ల అందజేత

తలమడుగు ఆగస్టు 26( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఆపత్కర పరిస్థితులు కారణం గా నష్టపోయిన వారికీ బాసటగా ప్రతి ఒక్కరు నిలవాలని బాలవికాస ప్రాజెక్ట్ కోర్డినేటర్ ప్రసూన్ రెడ్డి తెలిపారు మంగళవారం సుంకిడి గ్రామం లో అమెజాన్ డొనేట్ కార్డ్ సహకారంతో బాలవికాస ఆధ్వర్యంలో సుంకిడి గ్రామంలోనీ వరద బాధితులకు సుమారు 1. 25లక్షల రూపాయలు విలువజేసే 50 షెల్టర్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసూన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుంచి అమెజాన్ డొనేట్ కార్డ్ సుమారు పదివేల మంది సహకారం అందించడం జరిగింది అని అకాల వర్షాల వాళ్ళ ఇళ్ళు దెబ్బతిన్న బాధితులకు బాసటగా ఉండటానికి ఈ కార్యక్రమం చేపట్టామని బాలవికాస ప్రాజెక్ట్ కోర్డినేటర్ ప్రసూన్ రెడ్డి తెలిపారు. అలాగే ఇచ్చినటువంటి షెల్టర్ కిట్లను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వరదల వల్ల అంటురోగాలు ప్రాబ్లలే అవకాశం ఉందని కావునా మీ ఇంటిని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ శ్రీనివాస స్వామి ఉపాధ్యాయులు సుకుమార్ శ్రీనివాస్ రెడ్డి సంజీవ్ రెడ్డి గ్రామ పెద్దలు ఆశన్న యాదవ్ మగ్గిడి ప్రకాష్ అజేయ్ జాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# మట్టి గణపతిని పూజిద్దాం

తలమడుగు ఆగస్టు 26 (నిజం ప్రతినిధి ప్రతినిధి ): అందరు మట్టి గణపతి ను పూజించాలని పర్యావరణన్ని రక్షించాలని ఏం ఈ వో వెంకట్ రావ్ అన్నారు మంగళవారం స్థానిక జెడ్పిఎస్ఎస్ తలమడుగు పాఠశాలలో విద్యార్థుల ద్వారా పర్యావరణహిత గణపతి మట్టితో తయారు చేశారు ద్వారా గణపతి ఉత్సవాలను ప్రకృతికి హాని చేయని విధంగా ప్రకృతితో మమేకమై ఉత్సవాలు జరుపుకోవాలని కోరడం జరిగింది పండగలు సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాల్సిన తరుణమిదని అన్నారు మట్టి గణపతి పూజ శ్రేష్ఠమని రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పేరిస్ విగ్రహాలు వద్దని అన్నారు ప్రకృతి నీ ఆరాధించడం ఒక ముఖ్యమైన సంప్రదాయమని పండుగలు, ఉత్సవాల సమయంలో శబ్ద వాయు కాలుష్యాలు పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని పట్టణాల్లో ప్రారంభమైన ఈ అలవాటు పచ్చని గ్రామాల్లోకి కూడా వ్యాపించి గ్రామాలను కాలుష్య కేంద్రాలుగా మారుస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు కాబట్టి వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దాం అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి రాజేందర్ సుమలత చంద్రమ్మ వెంకటేశ్వర్ మురళీధర్ రాకేష్ శ్రీనివాస్ రవీంద్ర కుమార్ నగేష్ స్వప్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ ఆగస్టు 26(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు టి టి డబ్ల్యూ ఆర్ జె సి బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్లో మెడికల్ క్యాంపును సోమవారం నిర్వహించారు.సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, రెసిడెన్షియల్ స్కూల్లో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయేరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీళ్ళు తాగాలనీ వంట గదులుమరియు సామాగ్రి లు పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజుబాయి పీహెచ్ యన్, రాజేంద్రప్రసాద్, విపి అన్నపూర్ణ , లో హెచ్ ఎస్



ఆఫ్ సుజాత, విజయలక్ష్మి, ఏఎన్ఎం మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశాకర్యకర్త పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

కేశంపేట ఆగస్టు 26(నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో మట్టి వినాయకులను నాయకులైన కటికే రమేష్ , ఆనంద్ రెడ్డి, ఆధ్వర్యంలో మట్టి వినాయకులను గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది, కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ మట్టి గణనాధులతో ఎటువంటి పర్యావరణ హాని జరగదని తెలియజేశారు, నిమజ్జనం చేసిన ప్రదేశంలో మొక్కలు మొలిచేలా హరిత గణనాధుని పంపిణీ చేయడం నా వంతు బాధ్యత అన్ని తెలిపారు.మొక్కలు నిమజ్జనం చేసిన తర్వాత ప్రతిమ లో విత్తనాలు ను వినాయకుని ప్రతిమలో ఉంచడం జరిగింది అన్ని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ యువజన నాయకులు ఆనంద్ రెడ్డి,బాల రాజ్ గౌడ్,



శివ,శ్రీకాంత్,రాజు,మల్లేష్,రాఘవేందర్,శ్రవణ్,మనోహర్ గౌడ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఎరువులు పట్టివేత

తలమడుగు ఆగస్టు 26 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఒకపక్క రైతు ఎరువులు దొరకాక ఇబ్బందులు పడుతుంటే మరో పక్కన ఎరువులను వేరే ప్రాంతాలకు పక్కదారి పట్టిస్తున్నారు తలమడుగు మండల ఎస్సై రాధిక తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అంటరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కూచులపూర్ గ్రామానికి చెందిన అజయ్ సాయిరాం అనే వ్యక్తులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని శ్రీ శివ సాయి ఫర్టిలైజర్ నుండి అజయ్ సాయిరాం వారి పేరుతో తీసుకున్న 60 బ్యాగుల ఎరువులను మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది అని తెలిపారు అక్రమంగా ఎరువులు తరలిస్తున్న వాహనం ను పోలీస్ స్టేషన్ కు తరలించి బ్యాగులను సిజ్ చేసి వారి పై కేసు నమోదు చెయ్యడం జరిగింది అని తెలిపారు

# శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

శేరిలింగంపల్లి, ఆగస్టు 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ డివిజన్ పరిధిలో అధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లు తున్న శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ రాజ్, జనరల్ సెక్రటరీ లు బిఎస్ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు, ఉ పాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రాము ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్ , నాని పంతులు ల సమక్షంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ఆలయం వద్ద భక్తుల కి పంపిణీ చేశారు. భక్తులు తాము తలపెట్టె కార్యాలలో విఘ్నాలు తొలగించి విజయాలను అందించే గణపతి నవరాత్రుల కార్యక్రమం ను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించి స్వామి



వారి విశేషమైన ఆశీర్వాదములు పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

# రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

లోకేశ్వరం, ఆగస్టు 26(నిజం చెపుతాం) లోకేశ్వరం మండలం లోని మహిళా సమైక్య భవనంకు వెళ్లే రోడ్డు నిర్మించాలని లోకేశ్వర మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి మండల నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మహిళా సమైక్య భవనంకు వెళ్లే రోడ్డు సరిగ్గా లేక మహిళలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని, అందుకే రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





రామగుండం ఆగస్టు 26, (నిజం న్యూస్) పట్టణంలో డార్క్ ఏరియా(చీకటి ప్రదేశం)లేకుండా..పట్టిష్ట చర్యలు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి.2 నెలల కాలంలో తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలిబహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలి.పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో..పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని,కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణంలో డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు,లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు.రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని,థర్డ్ వైర్ సమస్య విద్యుత్ శాఖ తో సమన్వయం చేసుకుంటూ నివారించాలని అన్నారు.ప్రతి రోజు 100 శాతం ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని,రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలలో,మెయిన్ రోడ్డు,బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల సమీపంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్,ఏ.ఈ.సతీష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను విమర్శించి స్థాయి లేదు

**- కేసీఆర్ బిక్ష వల్లే బోజారెడ్డి కి డీసీసీబీ చైర్మన్ పదవి**

**- బోథ్ నియోజకవర్గ బారస పార్టీ అధికార ప్రతినిధి మోట్టే కిరణ్**

తలమడుగు ఆగస్టు 26( నిజం చెపుతాం ప్రతినిధి : కేసీఆర్ బిక్ష వల్లే బోజారెడ్డి కి డీసీసీబీ చైర్మన్ పదవి వచ్చినందని ఆ విషయాము గుర్తు పెట్టుకోవాలని బోథ్ నియోజకవర్గ బారస పార్టీ అధికార ప్రతినిధి మోట్టే కిరణ్ అన్నారు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బోథ్ నియోజకవర్గ బారస అధికార ప్రతినిధి మోట్టే కిరణ్ మాట్లాడుతూ నిన్న తలమడుగు మండలంలోని దేవపూర్ గ్రామంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డీ బోజారెడ్డి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అవాకులు చెవాకులుగా మాట్లాడం సరి కాదు అన్నారు ఎమ్మెల్యే ని విమర్శించే స్థాయి మీకు లేదు అని భోజా రెడ్డి ఇప్పుడు అనుభవిస్తున్న పదవి కేసీఆర్ బిక్ష అదిలాబాద్ జిల్లా బారస పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న పుణ్యంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దయతో నీకు వచ్చింది అనేది గుర్తు పెట్టుకొని మాట్లాడాలి అని అనవసరంగా



మా నాయకుడి మీద నోరుపరేసుకుండే నియోజకవర్గంలో నిన్ను ఎక్కడ తిరాగనివ్వం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్ కేదారేశ్వర్ రెడ్డి అభిరామ్ రెడ్డి మగ్గిడి ప్రకాష్ ప్రసూన్ రెడ్డి మాడురి మల్లేష్ ఆశన్న యాదవ్ తోట శ్రీనివాస్ చంటి ప్రశాంత్ అజయ్ దేవిదాస్ రాజు శ్రీనివాస్ నవీన్ రెడ్డి మరియు మండల కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమ దారి గట్ట దారిని కాపాడండి

మాడ్గుల ఆగస్టు 26( నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామ సమీపంలో కబ్జాకు గురవుతున్న హనుమదారి గుట్టకు వెళ్ళే దారిని కాపాడాలని సమీప పొలాల బాధిత రైతులు కోరుతున్నారు.అప్పారెడ్డిపల్లి రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 116 లో గుట్టకు ఆనుకొని ఉన్న దారిని గ్రామానికి చెందిన ఎనుక శ్రీశైలం,ప్రసాద్ ఆక్రమించుకుంటున్నట్లు సమీప బాధిత రైతులు ఆరోపిస్తున్నారు.ఈ దారి గుండా గత కొన్ని దశాబ్దాల నుండి గుట్ట పైన ఉన్న హనుమాన్ దేవాలయానికి,సమీప పొలాల రైతులు అనేకమంది ఈ దారి గుండా వెళ్లేవారమని వారు వాపోయారు.ఈ దారి తమది అంటూ అసైన్డ్ పొలానికి చెందిన ఏనుక శ్రీశైలం ప్రసాద్,ఆక్రమించుకోవడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమీప పొలాల రైతులు ఆరోపిస్తున్నారు.సదరు రైతు ఆదారికి అడ్డంగా ఏకంగా ఖడీలు పాతి ఇటువైపు ఎవరు వెళ్ళొద్దంటూ ఇతర రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వారు వాపోతున్నారు.ఈ విషయంపై ఇటీవల రెవెన్యూ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు.తక్షణమే రెవెన్యూ అధికారులు





స్పందించి కొల్కులపల్లి గ్రామానికి చేరుకొని కబ్జాకు గురవుతున్న దారిని చట్టపరంగా కాపాడి అటువైపు వెళ్లే రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.కార్యక్రమంలో బాదిత రైతులు ఇంద్రకంటి గండయ్య,అశోక్, చంద్రయ్య, సైదులు,మట్ట యాదయ్య, గుమ్మడవెల్లి శేఖర్ ఎరుకలి పెద్దయ్య ఇతర రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎస్ఐగా పసర ఎస్సై అచ్చ కమలాకర్

**- ములుగు ఎస్పీ పి. శబరీష్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం మరియు రివార్డ్ అందజేత.**

గోవిందరావుపేట ప్రతినిధి జులై 26 (నిజం చెపుతాం).ఉత్తమ ఎస్సై గా పస్రా ఎస్సై ఏ.కమలాకర్ ఎంపిక కావడం జరిగింది. మంగళవారం ములుగు జిల్లా ఎస్పీపి. శబరీష్ ఐపీఎస్ చేతుల మీదుగా ఎస్సై కమలాకర్ కి నగదు రివార్డ్ ను అందించారు.ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులు జరిగిన నేరాలను చాకచక్యంగా పరిష్కరించిన పోలీసులను గుర్తించి నగదు బహుమతి రివార్డులు అందజేయడం జరుగుతుంది అని అన్నారు గంజాయి నియంత్రణ, దొంగతనాలు నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం, పశువుల అక్రమ రవాణా అడ్డుకోవడం మరియు



పిడిఎస్ రైస్ అక్రమంగా తరలించేవారిపై కేసులు నమోదు చేయడం విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు, స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రివార్డు అందుకున్న ఎస్ఐకి డి.ఎస్.పి ఎన్.రవీందర్, సీఐ దయాకర్ , పోలీస్ స్టేషన్ సిబ్బందితొ పాటు సంబంధిత అధికారులు స్థానికులు అభినందనలు తెలిపారు.

# మృతురాలు మృతుడి కుటుంబానికి కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మరియు యెన్నం గోపాల్ రెడ్డి ఆర్థిక సాయం అందజేత

**- సంగెం గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఇద్దరు మృతి**

కేశంపేట ఆగస్టు 26 (నిజం చెపుతాం కేశంపేటమండల కేంద్రం లో సంగెం గ్రామానికి చెందిన బూర్గుల పోచమ్మ మరియు పుట్టొనిగూడెం కృష్ణయ్య అనారోగ్యంతో ఇద్దరు మృతి చెందారు ఈ విషయాన్ని స్థానిక నాయకులు కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, యెన్నం గోపాల్ రెడ్డికి తెలుపగా వెంటనే స్పందించి తల నగదు బూర్గుల పోచమ్మ కుటుంబంనికి మాజీ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000/- రూ" యెన్నం





గోపాల్ రెడ్డి గారు 5000/- బుర్ర వెంకటేష్ గౌడ్ 2000/- బుర్ర యాదగిరి గౌడ్ గారు 2000/- పంపించారు.పుట్టొనిగూడెం కృష్ణయ్య కుటుంబానికి మాజీ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి గారు 5000/- రూ యెన్నం గోపాల్ రెడ్డి గారు 10000/- రూ పంపించారు మృతురాలు మృతిడి కుటుంబనికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలపారు.ఈ కార్యక్రమంలో బుర్ర వెంకటేష్ గౌడ్ , బుర్ర యాదగిరి గౌడ్,కుమ్మరి నవీన్,బుర్ర పుండరికం,పుట్టొనిగూడెం అర్జునయ్య, సద్దాం, యాదయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వడ్ల కృష్ణ..

జడ్చర్ల ఆగస్టు 26 (నిజం చెపుతాం) మంగళవారం జడ్చర్ల అంబేద్కర్ కళా భవనంలో జరిగిన ఎన్నికలలో సాక్షి దినపత్రిక సీనియర్ విలేఖరి వి.కృష్ణ జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా,ఉ పాధ్యక్షులు గా శేఖర్ విజయం సాధించిన ఇరువురిని కాంగ్రెస్ పార్టీ నాయకులు,4వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పెద్ది బాలకృష్ణ,సీనియర్ నాయకులు బాదామి రవిశంకర్,అడ్వకేట్ జీనురాల సత్యం,జర్నలిస్ట్ తాంబూలం శ్రీనివాస్ , రంగనాథ్ తదితరులు ఘనంగా సన్మానించారు.



# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దాం






**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం ఆగస్టు 26, (నిజం న్యూస్)పెద్దపల్లిలోని తెనుగువాడ ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని తెనుగువాడ ఎంపీ.పీ.ఎస్. పాఠశాలను సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తరగతి గదులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో.. విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని,ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు.పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఏ.ఈ.సతీష్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

**-లయన్స్ క్లబ్ చైర్మన్ వీరన్న.**

బయ్యారం:ఆగస్టు.26.(నిజం చెపుతాం (ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవడం అసాధ్యమేమి కాదని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ వీరన్న తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలంటే విద్యతోనే సాధ్యమని, విద్యార్థినిలు మన ముందు ఒక ఆశయంతో ఒక కోరికతో విద్య నేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని ఉన్నత చదువులు చదివి గ్రామానికి దేశానికి మంచి పేరు తెచ్చి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్




క్లబ్ కార్యదర్శి పరకాల రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**- పర్యావరణ రక్షణ కై, మట్టి ప్రతిమలకు, ప్రాముఖ్యతనివ్వాలి....**

**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.**



బయ్యారం:ఆగస్టు.26.(నిజం చెపుతాం)నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్. ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకుందామని,పర్యావరణ పరిరక్షణకు అందరం కలిసి చర్యలు తీసుకుందాం అని పిలుపునిచ్చారు.. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి అని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజల సకల విఘ్నాలు తొలగిపోవాలని అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నాను.గ్రామాలలో యువత కూడా నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా కలిసిమెలిసి సోదర భావంతో నిర్వహించుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలియజేశారు.వినాయకుని నిమజ్జనం రోజు చెరువు వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తొందరపడవద్దని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ భక్తులను కోరారు.

# ఆశా వర్కర్స్ కు తగిన వేతనం ఇవ్వాలి

**- పనిభద్రత, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి**

**- మానుకోట కలెక్టరేట్ ముందు వర్షంలో ఆశాల భారీ ధర్నా**

**- ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 26( నిజం న్యూస్)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు హామీ ఇచ్చిన ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలను వెంటనే ఇవ్వాలని, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆశాలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాధవి మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఒక వైపు ఆశాలకు అదనపు పని భారం మోపుతూ మరోవైపు వేతనాలు పెంచే విషయంలో ఇచ్చిన వాగ్దానం కూడా అమలు చేయకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆశా వర్కర్లకు 62 ఏళ్ల వరకు పని భద్రత కల్పిస్తూ, రిటైర్మెంట్ తర్వాత లక్షా యాభై వేల గ్రాట్యూటీ ఇస్తూ, నూటా ఎనభై రోజుల(6 నెలలు) పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తున్నారన్నారు. మరి మన రాష్ట్రంలో కూడా అదే పని చేస్తున్న ఆశా వర్కర్లకు పై హామీలు ఎందుకు ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్సి, పిఎన్సీ టార్గెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ 1 న చలో హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 1 వ తేదీన జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు కోరారు. ఆశాల సమస్యలు పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఆశలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో అధికారం ఉన్నప్పుడు ఆశల సమస్యలను పరిష్కరించని హరీష్ రావు ఆశాలను రెచ్చగొడుతూ తప్పుడు ప్రకటన చేయడం మానుకోవాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారి పవన్ గారికి యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట నాగన్న, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమాదేవి, ఉపేంద్ర, కరుణ, ఆసియా, విజయ, స్వరూప, రజిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలంలోకి అడుగుపెట్టిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల ఆగస్టు 26, (నిజం చెపుతాం)చౌడూరు గ్రామంలో యూరియా స్వయంగా చల్లిన ఎమ్మెల్యేరైతు సమస్యలపై ప్రత్యక్షంగా ఆరా తీశిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిజడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా చౌడూరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని రైతు పంట పొలానికి స్వయంగా వెళ్లి, యూరియా



ఎరువును తానే స్వయంగా చల్లడం ద్వారా రైతులతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితి, ఎరువుల లభ్యత, మార్కెట్ సౌకర్యాలు, భూగర్భ జలాల సమస్యలపై ఆరా తీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దశల వారీగా చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు.

# రైతులకు యూరియా తిప్పలు తప్పుడు మాటల్లో.. బిజెపి,కాంగ్రెస్

రామగుండం ఆగస్టు 26, (నిజం న్యూస్) టిఆర్ఎస్ పాలనలో రైతులకు యూరియా కొరత లేదు.– బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ రైతు నేస్తం అయ్యిండు.– ముందు చూపుగా.. ఇతర రాష్ట్రాల నుంచి – యూరియా తెప్పించిండు.రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు మాటలే మాయే.సర్కారు దిష్టిబొమ్మ దగ్ధం నిరసన,రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుకోరు కంటి చందర్ ఆధ్వర్యంలో.. మంగళవారంపార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు రామగుండం పట్టణం అయోధ్య నగర్ లో గల ప్రాథమిక సహకార సంఘం బ్రాంచి కార్యాలయం ముందు రాష్ట్ర సర్కారు దిష్టిబొమ్మను దగ్ధం చేసి,నిరన తెలిపిన అనంతరం మాట్లాడారుతెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ పాలనలో..రైతులు ఏనాడు కూడా యూరియా కోసం రోడ్డుపైకి సహకార సంఘాల కార్యాలయాల ముందు లైన్లు కట్టలేదని,మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఆరోపించారుఇతర రాష్ట్రాల నుంచి ముందు చూపుగా.. యూరియా తెప్పించి రైతులకు అందుబాటులో, ఉంచిన రైతు బిడ్డ కెసిఆర్ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు రైతులకు అన్ని సంక్షేమ పథకాలతో పాటు,ఎలాంటి రోడ్డు పాట్లు రానివ్వమని చెప్పిన కాంగ్రెస్ సర్కారు,సీఎం రేవంత్ రెడ్డి రైతులు యూరియా కోసం రోజుల తరబడి ఇబ్బంది పడుతూ..ఉంటే శోధ్యం చూస్తున్నాడని ఆరోపించారు రాజీవ్ గాంధీని,దేశ ప్రధానిగా చేస్తామని పొగడటం తప్ప,రైతుల బాధలు పట్టించుకోకుండా యూరియా కొరత నివారించడం లేదని అసలు ఆలోచించడమే చేయడం లేదని,ఇది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పాలన రైతు



వ్యతిరేక పాలన అంటూ..మాజీ ఎమ్మెల్యే చందర్ మండిపడ్డారు.ఇక కేంద్రం సర్కారు సింధూర్ ఆపరేషన్ పాకిస్తాన్ యుద్ధం ఫలితంగా యూరియా తర్వాత వచ్చిందని,పబ్బం గడుపుకుంటూ..ఉందని,ఒకడు రాజీవ్ గాంధీ ప్రధాని మరొకడు ఆపరేషన్ సింధూర్ ఇది కాంగ్రెస్ బిజెపిల రైతు వ్యతిరేక రాగాలని,మాజీ ఎమ్మెల్యే చందర్ ఆరోపించారు.వేసిన పంటలకు యూరియా కొరతతో రైతులు గ్రామాలకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను బిజెపి నాయకులను నిల దీస్తున్నారని, రైతుల వ్యతిరేకతను చవిచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చందర్ అన్నారు. వెంటనే యుద్ధ ప్రతిపాదికన రైతులకు కావలసిన యూరియా నిలువలను చేయని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో.. రైతులతో కలిసి ఆందోళనలను చేస్తామని అన్నారు.గ్రామాలకు వచ్చే బిజెపి కాంగ్రెస్ నేతలను ప్రజా ప్రతినిధులను యూరియా కొరతపై ప్రజలు రైతులు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే చందర్ కోరారు.

# ప్రారంభానికి నోచుకోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్

**- ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోని అధికారులు మరియు నాయకులు**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు,26( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని 5.40 కోట్ల రూపాయలతో నిర్మించినటువంటి ఇంటి గేటెడ్ వెజ్ నాన్ వెజ్ మరియు ఫ్రూట్స్ మార్కెట్ల ను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది గాంధీ పార్క్ లో ఉన్న కూరగాయల వ్యాపారులను నూతన భవనంలోకి మార్చి గాంధీ పార్కును పూర్వస్థితిలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య సిపిఎం పట్టణ కార్యదర్శి భానోతు సీతారాం నాయక్ . టూ టౌన్ ఏరియా కార్యదర్శి కా ,,సమ్మెట రాజమౌళి కమిటీ సభ్యులు




హేమానాయక్ ., ఎండి రజాక్ , ఎస్.కె తజ్జు ,ఎర్ర శ్రీను, పులిగుజ్జు వెంకన్న , మందుల మహేందర్ , రాజేష్ మాణిక్యం నగర్ ,తోట బిక్షం నగర కార్యదర్శులు ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు మద్దతు పలికిన మాజీ మంత్రి

**- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్.**


డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 26 నిజం న్యూస్ మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మహబూబాద్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై యూరియా కోసం రైతుల భారీ ధర్నా నిర్వహించారు. మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పాల్గొనడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రైతుకు యురియా తక్షణమే అందించాలని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఏనాడు కూడా రైతులకు యురియా కష్టాలు రాకుండా చూసుకున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల కేసీఆర్ అని ప్రతి పేద రైతుకు రైతు భరోసా, రైతు భీమా ,అనేక కార్యక్రమాలు రైతుల కోసం గత గడిచిన 10 సంవత్సరాలలో చేయడం జరిగిందన్నారు.ఏ ఒక్క చిన్న సన్నకారు రైతులు కూడా రోడ్డు ఎక్కకుండా ఎన్ని బస్తాలు కావాలంటే అన్ని బస్తాలు యూరియా సరఫరా చేశామన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి గడిచిన రెండు నెలల కాలంలో ఎన్నడు లేని విధంగా రైతులు యురియా బస్తాల కోసము పడిగాపులు కాస్తున్న తీరు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ఎంత ప్రేమను చూపిస్తుందో అర్థమవుతుందని, రాష్ట్రంలో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు



చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది యూరియా అంధక రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైన అన్నారు. రైతులకు న్యాయం చేయని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాటలు వింటే మోసపోతాం అని గోసపడతామని మళ్లీ రైతు రోడ్డు ఎక్కే పరిస్థితి వస్తుందని కెసిఆర్ గతంలో అన్నారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, డోర్నకల్ యువ నేత రవిచంద్ర, మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు, మాజీ జెడ్పిటిసి శారద రవీందర్, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, మరిపెడ మండలం మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర రెడ్య నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీక ప్రిన్సిపల్ జుబేధ ఖాన్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 26(నిజం న్యూస్) ముస్లింగా ఉండి కూడా “సబ్ కా మాలిక్ ఏక్ హై” అనే సత్యాన్ని విశ్వసిస్తూ, అన్ని మతాలను సమానంగా గౌరవించే ఆధ్యాత్మిక దృక్పథంతో సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న జుబేధ ఖాన్ గారిని మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.హిజాబ్ ధరించి, గణేశ చతుర్థిని ఉత్సాహంగా జరుపుకుంటూ, శ్రీ గణేశుని విగ్రహాన్ని గౌరవంగా పట్టుకుని సమాజంలో మత సౌభ్రాతృత్వానికి ఒక జీవన్ముఖ చిహ్నంగా నిలుస్తున్నారు.ఈ విశాల హృదయ దృక్పథం మతాల మధ్య గోడలను కూల్చి, ప్రేమ, శాంతి, సమన్వయాన్ని పెంపొందిస్తోంది. నిజమైన లౌకికవాదం, ఆధ్యాత్మిక సమన్వయం మీ వ్యక్తిత్వంలో ప్రతిఫలించడం మాకు గర్వకారణం.సమాజంలో శాంతి, ఐక్యత దీపాన్ని వెలిగిస్తూ మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నందుకు మేము హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నాము.



# బాలు నాయక్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేసిన భూక్యా బాలు నాయక్

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 26( నిజం న్యూస్) మంగళవారం రోజు బాలునాయక్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ,ప్రొఫెషనల్ మల్టీ పర్పస్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్, మహాత్మాగాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, మదర్ తెరిసా మెమోరియల్ శాంతి అవార్డు గ్రహిత, మహాత్మ జ్యోతిరావు పూలె నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత, నేషనల్ యూనిటీ అవార్డు గ్రహీత ప్రముఖ సామజిక వేత్త, అందరివాడు,భూక్య బాలు నాయక్ గారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతోమహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో వందమంది నిరుపేదలకు అనాథలకు, యాచాకులకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఆహారం మరియు పండ్లు పంపిణీ చేశారు ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక



ఏం.యల్.ఏ. డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎంపి పోరిక బలరాం నాయక్ మరియు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను అక్కున చేర్చుకోవాలని అన్నారు, వీరి కొరకు ప్రభుత్వం ఒకపునరావాస కేంద్రాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి వారికి తోడ్పాటు అందించాలని కోరారుఈ యొక్క కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు భూక్యా స్వర్ణలత, డి. శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజానికై కృషి చేయాలి

**- జిల్లా వైద్యధికారి డా. రవి రాథోడ్**

మహబూబాబాద్, ఆగస్ట్.26,టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్)మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘ వారి సహకారం తో ప్రధానమంత్రి టీబి ముక్త్ భరత్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ పాల్గొని విశ్రాంత ఉద్యోగులతో కలిసి క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందించి క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. క్రమం తప్పని మందులతో పాటుగా పోషకాహారం తీసుకుంటే టీబి వ్యాధిని జయించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్,టి జి



జి ఆర్ ఏ అధ్యక్షులు మైస నాగయ్య కార్యదర్శి వి సోమయ్య సభ్యులు వెంకటయ్య, జనార్ధన్, ఐ వి రమణయ్య, నారాయణ, టి అరుణ కుమారి, ఆర్ వెంకట్ రెడ్డి, రత్నమాచారి, ప్రవీణ్ కుమార్, యాదగిరి మరియు జనార్ధన్ క్షయ వ్యాధి సిబ్బంది మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి

ఆలేరు ఆగస్టు 28 (నిజం చెపుతాం) పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు.వినాయక చవితి పండుగను పురస్కరించుకోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సీసీ విభాగం ఏకో గణేశ మట్టి వినాయక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సహకారంతో ఆలేరు ఎన్సీసీ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను మంగళవారం విద్యార్థులకు,ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు.వినాయకుల పంపిణీ మరియు అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రసాయన విగ్రహాలను చెరువులు,కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలిషితమవుతుందన్నారు.పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని కోరారు.మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం,మట్టి వినాయకులు ముద్దు పిఓపి వద్దు అంటూ ఎన్సీసీ కాడేట్లు నినదించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి,పోరెడ్డి రంగయ్య,పసుపులేటి నరేంద్రస్వామి,రెడ్డిపల్లి సైదులు,జ్యోతుల పరమేశ్వర్,జిట్టబోయిన సైదులు,శంకర్ రెడ్డి,మేఘరాజు,స్వర్ణలత,హేమలత,జ్ఞానప్రసూన,కవిత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

రాజపేట,ఆగష్టు 26(నిజంచెపుతాం) రాజపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోటరీ క్లబ్ సెంట్రల్ భువనగిరి ఎంపల్లి బుచ్చిరెడ్డి, మురళి సౌజన్యంతో విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో సత్యనారాయణ చేతుల మీదుగా 10 మంది విద్యార్థినులకు అందజేశారు. అంతకుముందు విద్యార్థులకు భువనగిరి సుమంత్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎంఈఓ చందా రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ.. దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని, పాఠశాల మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థులకు వివిధ రకాల వసతులు కల్పించాలని, దాతలు, ప్రభుత్వం కల్పించే ఈ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు



డాక్టర్ సుమంత్ రెడ్డి,సభ్యులు యాదగిరి,కొండల్ రెడ్డి,పద్మారెడ్డి,అశోక్ రెడ్డి, ఉపేందర్ రావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యానంద్, పారిజాత, గణేష్,నారాయణ,విజయలక్ష్మి, బాలరాజు, రమ, శ్రీనివాస్,హేమలత,పట్నం గణేష్,గుంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల మరియు చేయూత పెన్షన్లు పెంచాలి

**-సెప్టెంబర్ 9 న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో పెన్షన్ దారుల మహాసభ విజయవంతం చేయాలి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ**

యాదగిరిగుట్ట,ఆగస్టు26(నిజంచెపుతాం) ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలు, చేయూత పెన్షన్ రూ.4 వేలు పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. మంగళవారం మండలంలోని మండలం కాచారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ ఇంచార్జీ బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేందర్, సమావేశాన్ని ఉద్దేశించి సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలు, ఇస్తున్నాడని,2023 ఎన్నికల హామీలో భాగంగా తెలంగాణలో పెన్షన్ వికలాంగులకు రూ. 6 వేలు, చేయూత పెన్షన్ రూ. 4 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశాడని విమర్శించారు. వెంటనే పెన్షన్లు పెంచాలని లేనిపక్షంలో 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం



చుట్టారని అన్నారు. లేకుంటే సెప్టెంబర్ 9 న హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్స్ లో లక్షలాది మంది తో చేయూత పెన్షన్ దారుల గర్జన మహాసభ ను నిర్వహిస్తున్నామని జిల్లా,నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, జాతీయ నాయకులు కందుల శంకర్,మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి,మండల ఇంచార్జీ బూడిద జానీ,సుంచు దేవయ్య,ఎం జే ఎఫ్ నాయకులు సుంచు బాలయ్య,ఖలీల్, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులకు జిల్లా పోలీసుల సూచన..

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 26 (నిజం చెపుతాం)గత కొన్ని రోజులుగా విద్యుత్ ప్రమాదాలు జరిగి చాలా మంది యువకులు మరణించారు.కావున దానిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లాలో గణేష్ విగ్రహాల రవాణా మరియు సంస్థాపన అంతటా జరుగుతున్నందున, మండపాల నిర్వాహకులు ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. అన్నారు.గణేష్ మండప నిర్వాహకులు క్రింది సూచనలు తప్పకుండా పాటించాలి మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లకు/ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదు.మండపాలలో ఈ ఎల్ సి బి మరియు అవసరమైన ఎంసీబీఎస్ ఏర్పాటు చేయాలి.మండపాల వైరింగ్‌ను లైసెన్స్ పొందిన ఎలూక్ట్రీషియన్ ద్వారానే చేయాలి.వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలి.కనెక్ట్ అయిన లోడుకు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సులేషన్‌తో ఉపయోగించాలి.సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదు.విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూడాలి. అవసరమైతే తగిన ఇన్సులేషన్ పెట్టాలి.వైర్లు నేలమీద వేయరాదు.



తప్పనిసరిగా వేయాల్సివస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.9.సరైన ఎర్తింగ్‌తో 3-పిన్ ప్లగ్‌లు ఉపయోగించాలి.మండపాల నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలి.సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తర్వాత, సంబంధిత లైన్‌మన్ లేదా జేఎల్ఎం అనుమతి లేకుండా మార్పులు చేయరాదు.ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.కావున గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు తప్పనిసరిగా పై సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలియజేసారు.

# యూరియా సరఫరాపై కలెక్టర్లు,ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించాలి

**- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 26 (నిజం చెపుతాం)మంగళవారం యూరియా, ఎరువులు, విత్తనాల సరఫరా పై మహబూబ్ నగర్ జిల్లా ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు,కలెక్టర్ లు,ఎస్.పి.లు, వ్యవసాయ శాఖ అధికారులు,సహకార శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పలు సూచనలు చేశారు. వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి .లు ప్రత్యేక దృష్టి సారించి నిశితంగా పర్యవేక్షణ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు రావు సూచించారు.ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారిగా యూరియా లభ్యత, సరఫరా, ఇండెంట్ ఎంత అవసరం అనే విషయాలను సమీక్షించారు.సమావేశం లో ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లు జిల్లాల వారీగా యూరియా ఇండెంట్, స్టాక్ లభ్యత, సరఫరా పై తీసుకున్న చర్యలను వివరించారు.యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించిన, నకిలీ విత్తనాలు విక్రయించిన,అధిక రేటుకు విక్రయించే డీలర్లపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లను ఆదేశించారు.యూరియా పంపిణీ జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయని వాస్తవంగా కేంద్రం నుండి రావాల్సిన ( 9) లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా ఇప్పటివరకు 5.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని ఇంకా మూడు మెట్రిక్ టన్నులు అంటే 30 వేల లారీలు 1000 కోట్ల బస్తాలు రావాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన పూర్తి యూరియా వస్తే డిసెంబర్ నెల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు కేంద్రంతో మాట్లాడి వెంటనే యూరియా రాష్ట్రానికి వచ్చేలా తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. కొన్ని ప్రైవేటు షాపులలో ఎక్కువ రేటుకు యూరియా విక్రయిస్తూ యూరియాతోపాటు గ్రాన్యూల్స్ కొంటేనే ఇస్తామని చెబుతున్నారని అలాంటి షాపులు కానీ సొసైటీలలో కానీ అధిక ధరలకు విక్రయిస్తే వాటిని వెంటనే





సీజ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.వాస్తవ ధరకే యూరియా విక్రయించాలని, ప్రతి షాపు, సొసైటీల దగ్గర ప్రభుత్వ అధికారులు దగ్గరుండి యూరియా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్పీలను ఆదేశించారు. వీలుంటే యూరియాను మండలాలకు గ్రామాలకు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులలో యూరియా దొరకదేమో అనే భయాందోళనలు ఉండకుండా వారికి నచ్చ చెప్పాలన్నారు.సమావేశంలో ఎం.ఎల్.సి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు విజయిందిర బోయి, దేవరకద్రశాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులుచిక్కుడు వంశీ కృష్ణ, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, నారాయణ పేట శాసన సభ్యురాలు చిట్టెం పర్ణికా రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి,డి.సి.సి. బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 26 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న రాజారాం ట్రేడర్స్ అనే ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణంలో ఇప్పటివరకు ఎంత మేర యూరియా అమ్ముడుపోయింది అనే విషయాలను రిజిస్టర్ చూసి పరిశీలించారు. అదేవిధంగా ఆ దుకాణానికి సంబంధించి యూరియా నిల్వ గోడౌన్ ను సందర్శించి తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో, సంబంధిత ఏఈఓ వద్ద ఇదివరకే యూరియా తీసుకొని వెళ్ళిన రైతుల వివరాలకు సంబంధించిన జాబితా తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. రైతులు మళ్లీ యూరియా కోసం వచ్చినప్పుడు ఇదివరకే వారు ఎంత తీసుకొని వెళ్లారు అనే సమాచారాన్ని తనిఖీ చేయాలని ఇందుకోసం ఏ ఈ ఓ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆ జాబితా లేకపోవడంతో ఎం ఏ ఓ, ఏ ఈ ఓ కు షోకాస్ నోటీసు లు జారీ చేయాలని డి ఏ ఓ కు ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా స్టాక్ అందుబాటులో లేకపోతే, స్టాక్ అధికంగా ఉన్న ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాల వివరాలతో పిఎసిఎస్ ల వద్ద బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముందుగా చిన్న కారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరం మేరకు మాత్రమే యూరియా విక్రయించాలని, అవసరానికి మించి అదనంగా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఎకరాకు ఒక బస్తా మాత్రమే అమ్మాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం చూసి ఆ తర్వాతే ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు గౌడ్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# మృతుడు నరేష్, నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



తంగళ్లపల్లి, ఆగస్టు 26, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం టెక్స్టైల్స్ పార్క్ ఇందిరమ్మ కాలానీకి చెందిన కొంగరి నరేష్ (35) అనే వ్యక్తి దినసరి కూలీగా జీవనం కొనసాగిస్తున్నాడు అదే పని ముగించుకొని తిరుగు ప్రయాణములో నిన్నటి దినమున రాత్రి తన పని ముగించుకొని తిరుగు ప్రయాణములో తంగళ్లపల్లి వద్ద బులెరో వాహనం ఢీకొనగా తలకు, కాళ్లకు త్రివ్ర గాయాలై రక్త స్రావం కాగా అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయి శోక సంద్రంలో మునిగి పోయారు. మృతునికి భార్య పల్లవి, కుమారులు అభిరామ్ (7) అర్జున్ (4) వున్నారు. వీరిది చాలా నిరు పేద కుటుంభం రెక్కడితే గాని డొక్కాడదు, పైగా వారికి ఉండటానికి కూడా సొంత ఇల్లు లేక పోవడంతో కిరాయి ఇంటి యజమాని కూడా వెళ్లగొట్టిన పరిస్థితి ఏర్పడింది. చుట్టూ ప్రక్కల వారు దయతో మరొక ఇంటి ముందు నరేష్ మృతదేహాన్ని ఉంచగా అనంతరం దహనసంస్కారాలు. నిర్వహించారు. కావున ఈ నిరుపేద కుటుంభం పై ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి దయతో ఆదుకోవాలని మృతుని బందూ మిత్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

# బాల్య వివాహాలు జరుగకుండా పకడ్బందీగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 26 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టరేట్ ఎన్.ఐ.సి హాలు లో జిల్లా సంక్షేమ శాఖ సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్ లు, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన పై చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. వనపర్తి జిల్లాలో గత మూడు నెలల్లో 25 మంది బాలికలకు బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని వాటిని ముందుగానే తెలుసుకొని నివారించడం జరిగిందని, కొంత మంది పై కేసులు సైతం నమోదు చేయించడం జరిగిందని డి.సి.పి.ఓ రాంబాబు సమాధానం ఇచ్చారు. స్పందించిన కలెక్టర్ బాల్య వివాహాలు చేయడానికి ప్రయత్నం చేయడం కూడా నేరమే అని అలాంటి వారి పై ఖచ్చితంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన అమ్మాయిల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి అమ్మాయిని కళాశాలలో చదువుకునే విధంగా రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. గ్రామ స్థాయిలో పదవతరగతి ఉత్తీర్ణత సాధించిన అమ్మాయిల వివరాలు సేకరించి వారు ఇప్పుడు ఏంచేస్తున్నారో తెలుసుకోవాలని చెప్పారు. కళాశాలలో చేయలేదంటే బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నాలు






జరుగుతున్నట్లు భావించాలని తెలిపారు. బాల కార్మికులు సైతం లేకుండా చూడాలని, విలేజ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాలు గ్రామ స్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వయసుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరు కు తీసుకువెళ్లి వైద్యం, పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 420 మంది శ్యాం, మ్యామ్ పిల్లలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని అలాంటి వారిని అందరిని ఎన్.ఆర్.సి సెంటరు కు తీసుకువెళ్లాలని సూచించారు. ఏ పిల్లాడు ఏ తేదీన ఎన్.ఆర్.సి సెంటరుకు తీసుకువెళ్ళారు అనేది పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంగన్వాడి. కేంద్రంలో పౌష్టికాహారం తీసుకునే గర్భిణులు, బాలింతలు, పిల్లల హాజరు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారుల ఈ.కె.వై.సి వంద శాతం జరిగే విధంగా చూడాలని సూచించారు. మొబైల్ యాప్ ద్వారా వంద శాతం ఈ కె వై సి జరిగే విధంగా చూడాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, సి.డి.పి. ఒ లు, డి.సి.పి. ఒ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరితనం తాలలేక వృద్ధుడి ఆత్మహత్య..






చందుర్తి ఆగస్టు 26(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రానికి చెందిన పళ్ళ లస్మయ్య (80) అనే వృద్ధుడు చందుర్తి శివారుల్లోని ఓ గుడిసెలో సోమవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మండల కేంద్రానికి చెందిన లస్మయ్య భార్య గత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయింది. అప్పటి నుండి ఒంటరిగా ఉంటున్న లస్మయ్య, గత కొంత కాలంగా పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నాడు. సోమవారం రాత్రి ఇంటినుండి బయటకు వెళ్ళాడు. కుటుంబ సభ్యులు అతడి కోసం చుట్టుపక్కల గాలించిన దొరకలేదు. గ్రామ శివారుల్లోని మర్రి రాజు అనే రైతు పొలం లో గల గుడిసె లో సోమవారం రాత్రి ఉరి వేసుకున్నాడు. మంగళవారం ఉదయం 5 గంటలకు రాజు పొలం వద్దకు వెళ్లే సరికి ఉరి వేసుకుని కనిపించాడు. రాజు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. మృతుడి కుమారుడు పళ్ళ శంకర్ (55) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జె. రమేష్ తెలిపారు.

# పిఠాపురం భాష్యం పాఠశాలలో ముందుగా వినాయక చవితి సంబరాలు

**- పలువురికి మట్టి విగ్రహాలు పంపిణీ**

పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) ఆగస్టు 26స్థానిక వైఎస్ఆర్ గార్డెన్స్ భాష్యం స్కూల్ పిఠాపురం నందు 26 ఆగస్టు మంగళవారం ఘనంగా వినాయక చవితి ఉత్సవాల నిర్వహించారుఈ కార్యక్రమానికి చిన్నారులు వినాయక వేషధారణలో వచ్చి అందరిని అలరించారుపాఠశాల విద్యార్థులందరూపర్యావరణాన్ని రక్షించే ఉద్దేశంతో వినాయక ప్రతిమలనుమట్టితో,ఆకులతో వివిధ రకాలవస్తువులతో ఎకో ఫ్రెండ్లీ గణేశా అనె అంశంతో వివిధ గణనాథులను అందంగా తీర్చిదిద్దారు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలపర్తి వేణు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే అధినాయకుడు వినాయకుడు అని వినాయకుడిని పూజించడం వల్ల తెలివి మరియు జ్ఞానము పిల్లలందరికీ సమృద్ధిగా లభిస్తుందని ముఖ్యంగా పర్యావరణాన్ని రక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని అన్నారు అలాగే ప్రతి సంవత్సరం స్థానికంగా వైఎస్ఆర్ గార్డెన్స్ నందు ఇంటింటికి మట్టి విగ్రహాలను పంచిపెడతామని పర్యావరణాన్ని రక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ గారు ప్రతి విద్యా సంవత్సరం తమ




విధ్యార్థులకు వినాయక వ్రత కల్పం పుస్తకాలను అందిస్తారని ప్రిన్సిపల్ పోలపర్తి వేణు వివరించారు అలాగే ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తమ విద్యార్థులకు వినాయకుని యొక్క విశిష్టతను అలాగే వినాయకుని పూజించడం వల్ల తెలివి మరియు జ్ఞానము పొందుతామని తెలిపారు ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు చక్కని గాన నాట్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గున్నారు.

# మట్టి వినాయకయ పర్యావరణ హితం...

**- జోగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారి...**

చందుర్తి ఆగస్టు 26(నిజం న్యూస్):చందుర్తి మండలం జోగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్థానిక చెరువు నుండి మట్టిని సేకరించి, ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య పర్యవేక్షణలో ఆనందోత్సహాల మధ్య మట్టి విగ్రహాలను తయారు చేశారు. ఈ ఁసందర్భంగా ఉపాధ్యాయుడు అంజయ్య విద్యార్థులకు పర్యవరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తు, మట్టి విగ్రహాలు పర్యావరణం, సంప్రదాయం, ఆరోగ్యం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణానికి ప్రతీక వంటిదని, ప్రకృతి మానవ సమాజానికి ఎంతో ఇచ్చిందని, ప్రకృతి పట్ల మనం కృతజ్ఞత భావం కలిగి ఉండాలని, సహజ వనరులతోనే దేవతా విగ్రహాలు తయారు చేసి పూజించాలన్నారు. కృత్రిమ రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పర్యవరణానికి, జీవకోటి ఆరోగ్యానికి హాని కలుగజేస్తాయని, హానికర రసాయనాల వలన చర్మ వ్యాదులు, ప్రాణాంతక క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే అవకాశం ఉందని, శుభ్రమైన నదులు, చెరువులు, కుంటలు భవిష్యత్ తరాలకి జీవానాధారం, వాటిని రక్షించుకోనే భాధ్యత మనందరిపై ఉందని



అన్నారు. ప్రతీ పండుగ మనకే కాదు ప్రకృతికి ఆనందం కలిగించాలి.ాఖర్చు లేకుండా, తేలికగా నీటిలో కలిసిపోయె మట్టి విగ్రహాలు పర్యవరణానికి ఎంతో మేలు చేస్తాయని, గణేష్ పూజ ఆనందానికి ప్రతిక, ఆ ఆనందం ప్రకృతికి హాని కాకూడదు, మనం మట్టి గణేషుడిని ఎంచుకోవడం అంటే కేవలం ఒక పూజ కాదు అది మనం ప్రకృతి పట్ల కృతజ్ఞతా భావం చూపే శుభకార్యంగా భావించాలని అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు మహేశ్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్ర తోడ్పాటు

**- ఏడాదిన్నరలో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 26:-

రాష్ట్రాభివృద్ధికి కేంద్రప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా కాకినాడ జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించారు. చాయ్ పే చర్చ, మల్లాడి సత్యలింగ నాయకర్ విగ్రహంకి నివాళులు, టూటౌన్ సెంటరు నుండి కార్యకర్తలు, నాయకులతో ర్యాలీ, అనంతరం సూర్యకళా మందిరంలో నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాధవ్ విలేకరులతో మాట్లాడుతూ తన పర్యటనలో భాగంగా అనేక వర్గాలను కలిసి సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినాయక పందిళ్లకు ఉచిత విద్యుత్ ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. రాబోయే దుర్గా నవరాత్రులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కాకినాడ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. అభివృద్ధికి వివిధ శాఖల ద్వారా పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తున్నారన్నారు. కోతకు గురవుతున్న ఉప్పాడ సముద్ర తీరంలో జియో టాగ్ లైన్ నిర్మాణానికి కృషి జరుగుతోందని, మడ అడవులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్రం ద్వారా అనేక పరిశ్రమలు రాష్ట్రానికి రాబోతున్నాయన్నారు. ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ కాలంలో పది లక్షల కోట్ల



రూపాయలు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చాక సోలార్ కరెంటు ఉత్పత్తిపై చర్యలు చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వం సూర్య గృహ్హ పేరుతో కేంద్ర పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇండియా కూటమి రోజుకో అబద్ధం ప్రచారం చేస్తోందని విమర్శించారు. కూటమి పాలన బాగుందన్నారు. కూటమి భాగస్వాములతో కలిసి ముందుకు వెడతామన్నారు. వైసీపీ హయాంలో కాకినాడ స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగమయ్యాయన్నారు. కాకినాడ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు, విద్యుత్ తీగలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కోటిపల్లి రైల్వే లైన్కు తన వాటా నిధులు ఇవ్వని కారణంగా పనులు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాధవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, మీడియా ఇంచార్జ్ యెనిమిరెడ్డి మాలకొండయ్య, పైడా కృష్ణ మోహన్, జిల్లాలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాటుసారాయి రహిత గ్రామంగా నేమం గ్రామం







కాకినాడ, ఆగస్టు 26 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, కాకినాడ నార్త్ పరిధిలో కాకినాడ రూరల్ మండలం, నేమం గ్రామంలో లో మంగళవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. రామ్మోహన్ రావుగారి ఆధ్వర్యం లో సబ్ ఇన్స్పెక్టర్ బి ఎన్ ఎస్ వరహాలు, హెడ్ కానిస్టేబుల్ కె. కనకారావు , గ్రామ సర్పంచ్ రామదేవపు సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంన , గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ వి ఎల్ దేవి, వీఆర్వో పి. సత్యనారాయణ గారు మరియు కమిటీ సభ్యులు, మరియు గ్రామ ప్రజల తో కలిసి గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ సభ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన “నవోదయం 2.%ూ%”పథకం పై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ఆ గ్రామంలో ప్రజలు నాటు సారాయి జోలికి వెళ్లకుండా ఇతర జీవన ఉపాధి కలిపిస్తున్నాము అనియు అన్ని ప్రభుత్వ శాఖలు సహకారం తో నాటు సారాయిని నిర్మూలించినామని , అందుచే నేమం గ్రామ కమిటీ ఆధ్వర్యం లో ది 26.08.2025 వ తేదీన నేమం గ్రామాన్ని “సారా రహిత గ్రామంగా” ప్రకటిస్తున్నట్లు సిఐ కె.రామ్మోహన్ రావు తెలియచేశారు.

# వెలమ యూత్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో..ఆగష్టు 26..నిజం చెపుతాం న్యూస్.. బిక్కవోలు మండలం ఆరికరేవులలో వెలమ యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. యూత్ లీడర్ బొడ్డు గౌతమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ.... పర్యావరణహితమైన మట్టి గణపతిని పూజించడం సర్వదా శుభకరమని



పేర్కొన్నారు. వినాయక చవితి ప్రకృతిని పరిరక్షించే పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా తొలి విగ్రహాన్ని మోడరన్ విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్, నిజం పత్రిక జిల్లా ఇంచార్జ్ చల్లా శ్రీనివాస్ కి అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వెలమ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి




## - మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్...

గండిపేట్, ఆగస్టు 26 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం షేక్పేట్ డివిజన్లోని జానకి నగర్ లో స్థానిక మైనార్టీ నాయకులతో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎల్లపు పథకాలు అందించడానికి కృషి చేస్తుందని అన్నారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరీ సతీష్, సత్య నారాయణ, మహమ్మద్ మోహినుద్దీన్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..



శేరిలింగంపల్లి, ఆగస్టు 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ డివిజన్ పరిధిలో అధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లు తున్న శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ రాజ్, జనరల్ సెక్రటరీ లు బిఎస్ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు, ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రాము ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్ , నాని పంతులు ల సమక్షంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ఆలయం వద్ద భక్తుల కి పంపిణీ చేశారు. భక్తులు తాము తలపెట్టె కార్యాలలో విఘ్నాలు తొలగించి విజయాలను అందించే గణపతి నవరాత్రుల కార్యక్రమం ను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించి స్వామి వారి విశేషమైన ఆశీర్వాదములు పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

# రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



లోకేశ్వరం, ఆగస్టు 26(నిజం చెపుతాం) లోకేశ్వరం మండలం లోని మహిళా సమైక్య భవనంకు వెళ్లే రోడ్డు నిర్మించాలని లోకేశ్వర మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి మండల నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మహిళా సమైక్య భవనంకు వెళ్లే రోడ్డు సరిగ్గా లేక మహిళలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని, అందుకే రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్...

కాకినాడ, ఆగస్టు 26 (నిజం ప్రతినిధి): ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అన్నీ శాఖలు తమ నుండి సేవలు పొందిన లబ్దిదారులను సంప్రదించి సర్వే జరుగు సమయములో సంతృప్తికరమైన అభిప్రాయాలు తెలియజేయడంలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ స్మార్ట్ సిటీ మీటింగ్ హాల్ లో జరిగిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా జరిగిన వర్క్ షాప్ కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ట్రైనీ కలెక్టర్ మానీషాతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా జిల్లాలో ఏకగవాక్ష విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన, పరిష్కరించడంలో జిల్లా అధికారి యంత్రాంగం ముందు ఉంటుందన్న ఆయన తెలిపారు. తాను కూడా ఎప్పుడు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ జరగబోవు సర్వే నందు సంబంధిత శాఖల నుంచి సేవ పొందిన లబ్దిదారులు సానుకూల స్పందన తెలియజేయవలసినదిగా ఆయన కోరారు. తద్వారా ఈ సంవత్సరము కూడా ఈజ్






ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మన రాష్ట్రం మొదటి స్థానం పొందే విధముగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే గూర్చిన వివరాలు ఆయా శాఖల నోడల్ అధికారులకు మరియు వివిధ శాఖల నుండి ఏక గవక్ష విధానం ద్వారా సేవలు పొందిన లబ్దిదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వినాయక చవితి వేడుకలను ప్రజలు పర్యావరణ హితంగా జరుపుకోవాలని అవగాహన కల్పిస్తూ కాకినాడ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమావేశములో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణమూర్తి, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, ఎంహెచ్ఓ డా. పృధ్వి చరణ్ ఇతర శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది, అరుణ్ సందీప్, రాజేష్ కుమార్, సురేష్ కుమార్ మరియు వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అలయన్స్ శరవణ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్ట్ 26: –అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో సర్పవరం కూడలిలోని రూరల్ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు పర్యావరణ పరిరక్షణలో మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథి రూరల్ తహశీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి కార్యక్రమాన్ని ప్రారంభించి, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినందుకు క్లబ్ సభ్యులను అభినందించారు. కొవ్వూరి మునిరెడ్డి, ప్రోగ్రామ్ ఛైర్మన్ కుడిపూడి వెంకటేశ్వరరావు, యడవిల్లి మురళీధర్ వినాయక చవితి విశిష్టతను తెలిపారు. వినాయక ప్రతిమలను బండారు భాస్కరరావు డిఎల్ శాస్త్రిలు బహుకరించారు. ఆర్ రవిశంకర్ పట్నాయక్, జె కృష్ణప్రసాద్, పాలురి సుబ్బారావు, మల్లాడి మనోహర వర్మ, కార్యదర్శి దూళిపూడి రామకృష్ణ, మల్లాడి ఈశ్వరి, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, కోల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



# కోరమండల్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ

కాకినాడ, ఆగస్టు 26 (నిజం ప్రతినిధి): సర్పవరం జంక్షన్ లో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కళ్ళు మిరిమిట్లు గొలిపే రంగురంగుల విగ్రహాల స్థానే మట్టి వినాయక విగ్రహాలను నిలపాలని గౌరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు మాధవి ,రత్నం ,మోహిని కుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ , ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో.. విద్యార్థులు చేరేలా ప్రోత్సహించాలి..

రామగుండం ఆగస్టు 26, (నిజం న్యూస్)నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీఉద్యోగ,ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభించే సాంకేతిక కోర్సులను ఉచితంగా అందిస్తున్న రామగుండం అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లో విద్యార్థులు చేరేలా ప్రోత్సహించాలని మెప్మా ఆర్ పి లను అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ కోరారు. రామగు%శీ%డం నగర పాలక సంస్థ కార్యాలయ%శీ% లో మంగళ వారం వయోజన విద్యా శాఖ, మెప్మా ఆద్వర్యంలో.. నవ భారత్ సాక్షరతా కార్యక్రమం–ఉల్లాస్ లో భాగంగా మండల స్థాయి శిక్షణా కార్యక్రమం,అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ అందిస్తున్న కోర్సులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ...ఐ టి ఐ లను ప్రభుత్వం ఆధునీకరించి డిమాండ్ లో ఉన్న కోర్సులను ప్రవేశపెట్టి నైపుణ్యం పెంపొందించి ప్లేస్ మెంట్ కూడా ఇప్పించే అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లుగా తీర్చిదిద్ది%శీ%దని అన్నారు. ఆశక్తి ఉన్న వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా స్వశక్తి మహిళా కుటుంబాలకు ఆర్ పి లు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే 15 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దల కోసం ప్రాథమిక జాతీయ అక్షరాస్యత కార్యక్రమం ఉల్లాస్ – న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ గురించి కూడా అవగాహన కల్పించాలని అన్నారు. చదువు మధ్యలో.. వదిలేసిన వారికి ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ అవకాశాల గురించి వివరించి చెప్పాలని అన్నారు. రామగుండం ప్రభుత్వ ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్ మాట్లాడుతూ,ఒక సంవత్సరం కాల వ్యవధి కలిగిన మాన్యు ఫాక్షరి%శీ%గ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ టెక్నీషియన్,ఇండస్ట్రియల్ రోబోటిక్స్,డిజిటల్



తయారీ టెక్నీషియన్,ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ తో..పాటు రెండు సంవత్సరాల కాల వ్యవధి కలిగిన సి ఎన్ సి మెషినింగ్ టెక్నీషియన్,వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్,ఎలక్ట్రిక్ వెహికల్ మెకానిక్ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెలాఖరు వరకే అవకాశం ఉందని అన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ కె.ప్రసాద్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు ప్రభుత్వం కల్పించే ప్రయోజనం పొందడానికి “ఇ శ్రమ్ ‘ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని అర్హులకు అవగాహన కల్పించాలని అన్నారు. రామగుండం మండల విద్యాధికారి మాట్లాడుతూ,16 సంవత్సరాల నుండి,45 సంవత్సరాల వరకు వయస్సు కలిగిన వాళ్ళు కూడా అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రవేశం పొందవచ్చని అన్నారు. జాతీయ అక్షరాస్యతా కార్యక్రమ లక్ష్యం నెరవేర్చడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యావ%శీ%తులు సేవా భావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంధ బోధకులుగా వయోజన విద్యా శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక చైతన్య కేంద్రాల్లో బోధించాలని అన్నారు. అభ్యాసకులు,స్వచ్చంద బోధకులు ఉల్లాస్ యాప్ లో స్వయంగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సంధర్భంగా వయోజన విద్యా శాఖ అభ్యాసకుల కోసం రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో..ప్రభుత్వ ఐ టి ఐ శిక్షణాధికారి విద్యా సాగర్ రెడ్డి,మెప్మా టి ఎం సి మౌనిక,సి ఓ లు, మెప్మా ఆర్ పి లతో పాటు ప్రభుత్వ పాటశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.